RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 342, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 17 - మార్చి - 2026 , వెల రూ.5/-

## నాటో దేశాలకు ట్రంప్ వార్నింగ్




ట్రంప్ తన యూరోపియన్ మిత్రదేశాలపై నిప్పులు చెరిగారు నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్ (నాటో) భవిష్యత్తుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం "అందరి కోసం అమెరికా ఒక్కటే కాపలా కాయలేదు

## ఎక్కువ సీట్లు కావాల్సిందే.. డీఎంకేపై మిత్రపక్షాల ఒత్తిడి




సీట్ల సర్దుబాటు వ్యవహారం సంక్లిష్టంగా మారింది

ఇతర చిన్న పార్టీలు తమ డిమాండ్లను డీఎంకే నాయకత్వం ముందు ఉంచాయి

ఆ పార్టీల నేతలు వారాంతంలో అంతర్గత సమావేశాలు నిర్వహించి భవిష్యత్ వ్యూహంపై చర్చించారు

## భారత్ నౌకలకు ఇరాన్ గ్రీన్ సిగ్నల్.. జైశంకర్ ఏమన్నారంటే?




- 'ఖచ్చితంగా, ఆయా దేశాలతో సమస్యలుంటే వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి
- భారత్ జెండాలతో జలసంధి గుండా వెళ్లొచ్చని సూచించింది
- ఇరాన్‌తో తాను జరిపిన చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ సంతోషం వ్యక్తం చేశారు

## పార్టీ మారుతున్నట్టు ప్రచారం... మాజీ మంత్రి మల్లారెడ్డి స్పందన



హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో తనదైన శైలిలో వార్తల్లో నిలిచే మల్లారెడ్డి మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. ఆయన బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారంటూ జరుగుతున్న ప్రచారానికి మల్లారెడ్డి నేడు అసెంబ్లీ వద్ద క్లారిటీ ఇచ్చారు. "నా వయసు ప్రస్తుతం 73 ఏళ్లు. ఏ నిర్ణయం ఎప్పుడు తీసుకోవాలో నాకు బాగా తెలుసు. మునిగిపోయే పడవలో ఎవరైనా ఎక్కుతారా? కాంగ్రెస్ పార్టీ ఒక మునిగిపోయే నావ లాంటిది. సీఎం రేవంత్ రెడ్డి 11 ఏళ్లు కాదు, 50 ఏళ్లు సీఎంగా ఉంటామన్నా ఆ పార్టీ మునిగిపోయే పడవే" అంటూ ఆ పార్టీలో చేరికను కొట్టిపారేశారు. ఇటీవల తన పెళ్లి రోజు వేడుకలకు ఆహ్వానించేందుకే రేవంత్ రెడ్డిని కలిశానని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆమె ప్రధాని మోదీ నాయకత్వాన్ని, కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలను ప్రశంసించడంతో పాటు, హైదరాబాద్ పేరును 'భాగ్యనగర్'గా మార్చాలన్న బీజేపీ డిమాండ్‌ను సమర్థించారు. ఈ క్రమంలో మల్లారెడ్డి కుటుంబం కాంగ్రెస్ వైపు కాకుండా బీజేపీ వైపు చూస్తోందా? అనే కొత్త చర్చ మొదలైంది. గతంలో ఆమె బీజేపీ అగ్రనేత బండి సంజయ్‌ను కలవడం కూడా ఈ ఊహాగానాలకు బలం చేకూరుస్తోంది.

## "ప్రపంచంలోనే గుర్తింపు పొందిన రాష్ట్రంగా తెలంగాణ"

### తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ముందుకు సాగుతున్నాం

- శ్రమించేతత్వం కలిగిన తెలంగాణ ప్రజలందరికీ శుభాకాంక్షలు
- విజన్ 2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్ మ్యాప్ రూపొందించాము
- రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18 లక్షలకు చేరుకుంది
- ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందని గవర్నర్ తెలిపారు
- 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుకుంటుందని అంచనా




హైదరాబాద్: తెలంగాణ సమగ్ర, సమ్మిళిత, సంపూర్ణ అభివృద్ధి స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి ఐకమత్యంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా గారు పేర్కొన్నారు. తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలను పురస్కరించుకుని గవర్నర్ గారు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలు, ఆశయాలు, భవిష్యత్తు లక్ష్యాలను సవివరంగా సభ ముందు ఆవిష్కరించారు. ఆవిష్కరణల్లో అగ్రగామిగా, బలహీన వర్గాలకు భరోసాగా, ప్రపంచానికి ఆదర్శంగా తెలంగాణను నిర్మించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. బడ్జెట్ సమావేశాలకు హాజరైన సభ్యులందరికీ గవర్నర్ గారు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ... "ప్రపంచంలోనే గుర్తింపు పొందిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ముందుకు సాగుతున్నాం. అందుకోసం బలమైన పునాదులు వేసేందుకు ఏడాది కాలంలో ఎన్నో సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. సమున్నతమైన ఆశయంతో 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముందుకు వెళుతున్నాం. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి గడిచిన రెండేండ్లుగా ప్రజా ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరిచి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు రైతు సంక్షేమ పథకాలు అమలు చేసింది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమగ్ర, సమతుల్య, సమ్మిళిత అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా అంచెలంచెలుగా వికేంద్రీకృత వ్యూహాన్ని అనుసరించింది.

## ఎల్‌పీజీ సంక్షోభంపై కేంద్రం అబద్ధాలు చెబుతోంది

- ఎల్‌పీజీ సంక్షోభంపై రాజ్యసభలో రచ్చ
- కేంద్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ నేత మల్లికార్జున ఖర్గే ధ్వజం
- ఖర్గేపై ఎదురుదాడికి దిగిన జేపీ నడ్డా




## దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు -: కేంద్ర ప్రభుత్వం ప్రకటన




## రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా.. అసెంబ్లీలో నిలదీస్తామన్న కేటీఆర్




ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసింది

రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు

## వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియదు.. మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం




వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలు అత్యంత దుర్మార్గం

ద్రోహం, ఎవరికి సాయం చేయకూడదనేది జగన్ డీఎన్ఏలోనే ఉంది

గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం సుమారు రూ.14 లక్షల కోట్ల అప్పులు చేసింది

## యువగళంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణలో మంత్రి లోకేశ్

- అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు
- ఈ విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళు తుంది"
- ఆయన 125వ జయంతి రోజున 58 అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు




అమరావతి: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజారాజధాని అమరావతిలో తన హామీకి ప్రతిరూపంగా నిలిచిన 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్'ఆవిష్కరణ తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని అమరావతిలోని శాఖమూరులో ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జరిగిన ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.




ఈ సందర్భంగా అమరజీవి త్యాగశిల్పం వద్ద ఆయన పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒక మనిషి త్యాగం ఒక జాతికి గౌరవంగా నిలిచింది. ఒక దీక్ష ఒక రాష్ట్రాన్ని ఇచ్చింది. పొట్టి శ్రీరాములు గారు మరణం లేని మహనీయుడు, త్యాగానికి మానవరూపం. ఆయన 125వ జయంతి రోజున 58 అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు. ఈ విగ్రహానికి ఏం పేరు పెట్టాలని దూండి రాకేశ్ అడిగినప్పుడు, ఆయన త్యాగం గుర్తుకురావాలనే ఉద్దేశంతో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' అని సూచించాను.

## మరుసటి రోజే గ్యారెంటీ డెలివరీ.. తపాలా శాఖ నుంచి సరికొత్త సర్వీస్




- భారత తపాలా శాఖ (ఇండియా పోస్ట్) కీలక ముందడుగు
- '24 స్పీడ్ పోస్ట్' పేరుతో సరికొత్త ఎక్స్‌ప్రెస్ సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది
- ఈ '24 స్పీడ్ పోస్ట్' సేవలు దేశంలోని ఆరు ప్రధాన మెట్రో నగరాలైన అందుబాటులోకి రానున్నాయి

ఢిల్లీ: పార్శిళ్లు, ఇతర వస్తువుల డెలివరీలో వేగాన్ని పెంచేందుకు భారత తపాలా శాఖ (ఇండియా పోస్ట్) కీలక ముందడుగు వేసింది. '24 స్పీడ్ పోస్ట్' పేరుతో సరికొత్త ఎక్స్‌ప్రెస్ సర్వీసును మంగళవారం (మార్చి 17) ప్రారంభించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. దీని ద్వారా అత్యవసరమైన పార్శిళ్లను కేవలం 24 గంటల్లోనే

## పొట్టి శ్రీరాములు గురించి గాంధీ వ్యాఖ్యలను గుర్తు చేసిన పవన్ కల్యాణ్



అమరావతి : అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ వేడుక తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది. ఈ విగ్రహాన్ని సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... "శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను" అని గాంధీజీ అన్నారంటే, ఆయన సంకల్ప బలం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చని కొనియాడారు. రాజధాని ప్రాంతంలో ఇంతటి మహోన్నతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మన చరిత్రను అందించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేశ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# నాటో దేశాలకు ట్రంప్ వార్నింగ్

ఢిల్లీ: పశ్చిమాసియా యుద్ధం ముదురుతున్న తరుణంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన యూరోపియన్ మిత్రదేశాలపై నిప్పులు చెరిగారు. నార్త్ అట్లాంటిక్ ట్రెటీ ఆర్గనైజేషన్ (నాటో) భవిష్యత్తుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రస్తుత పరిస్థితి "చాలా దారుణంగా" ఉందని వ్యాఖ్యానించారు. ఇరాన్ అడ్డంకుల వల్ల మూతపడిన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిపించేందుకు తమతో కలిసి రావాలని నాటో కూటమిని ఆయన డిమాండ్ చేశారు. హర్మూజ్ జలసంధి ద్వారా చమురు పొందుతున్న దేశాలు తమ సొంత నౌకల రక్షణ కోసం ముందుకు రాకపోవడాన్ని ట్రంప్ తప్పుబట్టారు. "అందరి కోసం అమెరికా ఒక్కటే కాపలా కాయలేదు. ఈ కీలక మార్గాన్ని తెరిపించేందుకు జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలు తమ యుద్ధనౌకలను పంపించాలి. నాటో దేశాలు తమ బాధ్యతను నెరవేర్చకుంటే ఆ కూటమి భవిష్యత్తు ప్రశ్నార్థకమే" అని ఆయన హెచ్చరించారు. మరోవైపు, ఇరాన్‌పై అమెరికా జరిపిన బాంబు దాడులను ట్రంప్ సమర్థించుకున్నారు. చమురు సరఫరాను అడ్డుకుంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని, దానిని అడ్డుకోవడానికి ఎంతటి కఠిన నిర్ణయాలకైనా వెనకాడబోమని చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలతో నాటో కూటమిలో ఒక్కసారిగా కలకలం రేగింది. పశ్చిమాసియా యుద్ధంలో నేరుగా పాల్గొనడానికి యూరోపియన్ దేశాలు మొగ్గు చూపకపోవడంతో, అమెరికా, దాని మిత్రదేశాల మధ్య దూరం పెరుగుతోందనే చర్చ మొదలైంది.

# ఎక్కువ సీట్లు కావాల్సిందే.. డీఎంకేపై మిత్రపక్షాల ఒత్తిడి

న్యూఢిల్లీ: తమిళనాడులో అధికార డీఎంకే నేతృత్వంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్ లో సీట్ల సర్దుబాటు వ్యవహారం సంక్లిష్టంగా మారింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, తమకు కేటాయించే సీట్ల సంఖ్యను పెంచాలని పలు మిత్రపక్షాలు గట్టిగా పట్టుబడుతుండటంతో చర్చలు కఠిన దశకు చేరుకున్నాయి. గతంలో కంటే కూటమి విస్తరించడం, క్షేత్రస్థాయిలో తమకు బలం పెరిగిందన్న కారణాలతో వామపక్షాలు, ఇతర చిన్న పార్టీలు తమ డిమాండ్లను డీఎంకే నాయకత్వం ముందు ఉంచాయి. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో చెరో ఆరు స్థానాల్లో పోటీ చేసి రెండేసి సీట్లు గెలుచుకున్న సీపీఐ, సీపీఎం పార్టీలకు ఈసారి చెరో ఐదు సీట్లు ఇస్తామని డీఎంకే ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనపై వామపక్ష నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కనీసం గతంలో పోటీ చేసినన్ని సీట్లయినా కేటాయించాలని వారు కోరుతున్నారు. ఈ విషయంపై ఆ పార్టీల నేతలు వారాంతంలో అంతర్గత సమావేశాలు నిర్వహించి భవిష్యత్ వ్యూహంపై చర్చించారు. మరో మిత్రపక్షమైన తమిళగ వాల్వురిమై కట్చి (టీవీకే) సైతం సీట్ల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. తమకు మళ్లీ ఒక్క సీటే కేటాయిస్తే డీఎంకేతో పొత్తును పునఃపరిశీలించుకోవాల్సి వస్తుందని ఆ పార్టీ అధినేత టి. వేల్‌మురుగన్ స్పష్టం చేశారు. "అదనపు సీట్లు కావాలని డిమాండ్ చేసినా డీఎంకే నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ పరిస్థితుల్లో ఒక్క సీటు కోసం కూటమిలో కొనసాగడంపై మా పార్టీ ఉన్నతస్థాయి కమిటీ పునరాలోచిస్తోంది," అని ఆయన విలేకరులతో అన్నారు. దీంతో పాటు పది డిమాండ్ల జాబితాను కూడా డీఎంకేకు సమర్పించామని ఆయన తెలిపారు. ఈ పరిణామాలపై తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కె. సెల్వపెరుంతగై స్పందిస్తూ.. కూటమిలో కాంగ్రెస్ పార్టీ చేసిన సర్దుబాట్లను మిత్రపక్షాలు గుర్తించాలని సూచించారు. ఒకప్పుడు 100కు పైగా స్థానాల్లో పోటీ చేసిన తాము, కూటమి కోసం క్రమంగా సీట్ల సంఖ్యను తగ్గించుకున్న విషయాన్ని గుర్తుచేశారు. అయితే, మరో మిత్రపక్షమైన విదుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) నేత థోల్ తిరుమావళవన్ మాత్రం డీఎంకేతో చర్చలు సాఫీగా సాగుతున్నాయని చెప్పడం గమనార్హం. 2021లో ఆరు సీట్లలో పోటీ చేసి నాలుగు గెలిచిన వీసీకేకు ఈసారి ఒకటి లేదా రెండు అదనపు స్థానాలు లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మిత్రపక్షాలతో చర్చలను ముమ్మరం చేసి, అందరికీ ఆమోదయోగ్యమైన ఫార్ములాను ఖరారు చేయడం ద్వారా కూటమిని ఐక్యంగా ఉంచేందుకు డీఎంకే నాయకత్వం ప్రయత్నిస్తోంది.

# భారత్ నౌకలకు ఇరాన్ గ్రీన్ సిగ్నల్.. జైశంకర్ ఏమన్నారంటే?

న్యూఢిల్లీ: హర్మూజ్ జలసంధిపై ఆంక్షలు కొనసాగుతున్న వేళ ఇరాన్‌తో తాను జరిపిన చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రస్తుతం నేను ఇరాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నాను. ఈ చర్చలు ఫలితాల్ని ఇస్తున్నాయి. ఇరాన్‌తో భారత్ నిరంతరం టచ్‌లోనే ఉంటుంది. చర్చల ద్వారా దౌత్యపరమైన విజయాలు లభిస్తుంటే వాటిని పరిశీలించడంలో తప్పులేదు. నేనుకూడా అదే చేస్తున్నాను' అని ఫైనాన్షియల్ టైమ్స్ ఇంటర్వ్యూలో జైశంకర్ తెలిపారు. 'ఖచ్చితంగా, ఆయా దేశాలతో సమస్యలుంటే వాటిని చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. భారత్ దృక్కోణం నుండి ఇరాన్‌తో చర్చలు జరపడం,సమన్వయం చేసుకోవడం మంచిది. పరిష్కారం సైతం లభిస్తోందన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధంత కొనసాగుతోంది. క్రమంలో ప్రపంచ దేశాలపై ఆర్థిక పరమైన ఒత్తిడి తెచ్చేలా ఇరాన్ తన హర్మూజ్ జలసంధిపై ఆంక్షలు విధించింది. తమని కాదని చమురు నౌకల రవాణాని కొనసాగిస్తే వాటిని పేల్చుతామని హెచ్చరించింది. అందుకు కొనసాగింపు ఇరాన్ హర్మూజ్ జలసంధిలో నేవల్ మైన్స్‌ను నింపేసింది. 700నౌకలను నిలిపివేసింది ఈ క్రమంలో భారత విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్ ఇరాన్‌తో చర్చలు జరిపారు. హర్మూజ్ జలసంధిలో భారత్ నౌకలపై ఆంక్షలు ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో హర్మూజ్ జలసంధి గుండా వెళ్లేందుకు భారత్ గ్యాస్, చమురు నౌకలకు అనుమతి ఇచ్చినట్లు ఇరాన్ ప్రకటించింది. భారత్ జెండాలతో జలసంధి గుండా వెళ్లొచ్చని సూచించింది.

ఆరోణల్ని ఖండించిన జైశంకర్

భారత జెండాతో ఉన్న నౌకలకు సంబంధించి ఇరాన్‌తో ఎలాంటి 'సమగ్ర ఒప్పందం'లేదని విదేశాంగ మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా భారత్ నౌకలకు అనుమతి ఇవ్వడం ద్వారా ఇరాన్ ప్రతిఫలం పొందిందనే ఆరోపణలను ఆయన ఖండించారు. ఇలాంటి ఆరోపణలు రావడం దురదృష్టకరం. భారత్-ఇరాన్‌ల మధ్య చిరకాల సంబంధం ఉంది. దాని ఆధారంగా చర్చలు జరిపినట్లు పునరుద్ఘాటించారు. భారత్ నౌకలకు అనుమతి ఇవ్వడం శుభపరిణామం. అయినప్పటికీ హర్మూజ్ జలసంధి నుంచి భారత్‌కు రావాల్సిన నౌకలు చాలా ఉన్నాయి. వాటి విషయంలో చర్చలు కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు.

# రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా..
# అసెంబ్లీలో నిలదీస్తామన్న కేటీఆర్

హైదరాబాద్: ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతుబంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు. వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

# వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియదు..
# మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

అమరావతి,: అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న విమర్శలు అత్యంత దుర్మార్గమని రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. కేవలం దోపిడీలు, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలు, దేశం కోసం ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాల విలువ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. సోమవారం అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనపై, ఆయన వ్యక్తిత్వంపై నిమ్మల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ..' ద్రోహం, ఎవరికీ సాయం చేయకూడదనేది జగన్ డీఎన్ఏలోనే ఉంది. సొంత తల్లి, చెల్లిని కూడా మోసం చేసిన చరిత్ర ఆయనది. గత ఐదేళ్ల పాలనలో జగన్ ప్రభుత్వం సుమారు రూ.14 లక్షల కోట్ల అప్పులు చేసి, ఏపీ ఆర్థిక వ్యవస్థను కుప్ప కూల్చారు. రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి అడ్డగోలుగా అప్పులు చేశారు. ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయో జగన్ సమాధానం చెప్పాలి. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేస్తే.. జగన్ అధికారం కోసం ఆస్తులను, వ్యవస్థను దోచుకున్నారు. త్యాగధనుల విగ్రహాలపై విమర్శలు చేయడం వారి దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ఠ. వైసీపీ హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, ప్రజల సొమ్మును రక్షిస్తాం' అని అన్నారు.

# దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు
## -: కేంద్ర ప్రభుత్వం ప్రకటన

ఢిల్లీ: వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నేడు సాయంత్రం 5 గంటలకు ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

# "ప్రపంచంలోనే గుర్తింపు పొందిన రాష్ట్రంగా తెలంగాణ"

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు సమగ్ర, సమతుల్య, సమ్మిళిత అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో క్యూర్, ప్యూర్, రేర్ ప్రాంతాలుగా అంచెలంచెలుగా వికేంద్రీకృత వ్యూహాన్ని అనుసరించింది. వేగంగా పట్టణీకరణ చెందుతున్న నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను పునర్వ్యవస్థీకరించి హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లుగా విభజించింది. పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయడానికి, ప్రజా సమస్యల పరిష్కారం, పౌర సేవలను మెరుగుపరచాలన్న లక్ష్యంతో పునర్వ్యవస్థీకరణకు శ్రీకారం చుట్టింది. దీనికి తోడుగా కోర్ అర్బన్ రీజియన్‌లో హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, మల్కాజిగిరి, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లుగా మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని పునర్వ్యవస్థీకరించాం. అలాగే కోర్ అర్బన్ ప్రాంతంలో సరస్సులు, చెరువులు, ట్యాంకులను పునరుద్ధరించడానికి ప్రజా ప్రభుత్వం నడుం బిగించింది. హైడ్రా ఏర్పాటు ద్వారా దాదాపు 60 వేల కోట్ల విలువైన 1,045 ఎకరాలకు పైగా ఆక్రమణలు, కబ్జాలకు గురైన ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది. ఆధునాతన నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే లక్ష్యంతో 55 కి.మీ. మేరకు మూసీ రివర్ ఫ్రంట్ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రాజెక్టును చేపట్టింది. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యన ఉన్న ప్రాంతంలో (పెరి-అర్బన్ రీజియన్) మాన్యుఫాక్చరింగ్ పరిశ్రమలు, చిన్న మధ్య తరహా పరిశ్రమలు, ఎకో-ఇండస్ట్రియల్ పార్కులు, లాజిస్టిక్ కంపెనీలతో మౌలిక సదుపాయాల హబ్‌గా తీర్చిదిద్దాలని సంకల్పించాం. ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణ అత్యంత కీలక గమ్యస్థానంగా నిలిచింది. ప్రతిష్ఠాత్మకమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సమ్మిట్ నిర్వహించడమే కాకుండా పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు వివిధ రంగాల్లోని ప్రముఖులతో 5.75 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులను సాధించింది. ఎగుమతుల్లో దేశంలోనే 7వ స్థానంలో తెలంగాణ నిలిచింది. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పన, నెట్ జీరో ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో భాగంగా ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా రేడియల్ రోడ్లు, శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా, భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా బందర్ పోర్టు వరకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం, హైదరాబాద్ నుంచి బెంగళూరు, చెన్నై, పూణె నగరాలకు హైస్పీడ్ బుల్లెట్ రైళ్లతో రాష్ట్రం ఆర్థిక వృద్ధి సాధిస్తుంది. తెలంగాణ పురోభివృద్ధికి 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీ కోసం దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ రూపొందించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇంధన రంగంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 23,187 మెగావాట్లకు పెరిగింది. ఇందులో 44.55 శాతం పునరుత్పాదక వనరుల నుంచి రావడం ప్రశంసనీయం. రైతులను



వ్యవసాయ ఆధారిత పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీగా ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను చేపట్టింది. 20,616 కోట్ల రూపాయల పంట రుణాల మాఫీ, సన్నరకం వరి ధాన్యానికి 500 రూపాయల చొప్పున బోనస్, పెట్టుబడి సహాయంగా రైతు భరోసా, గిట్టుబాటు ధరలకు ధాన్యం సేకరణ, సౌర శక్తితో నడిచే పంప్ సెట్లకు తీసుకుంటున్న చర్యలతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. భూమి సంబంధిత సమస్యల శాశ్వత పరిష్కారానికి తెలంగాణ భూ భారతి చట్టం అమలులోకి తేవడమే కాకుండా సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, పునరావాస ప్రక్రియను కొన్ని నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించాలని ప్రతి కుటుంబానికి సంక్షేమంతో పాటు వివిధ కార్యక్రమాలు చేపట్టింది. కొన్నేండ్లుగా ఎదురుచూస్తున్న కుటుంబాలకు 15.12 లక్షల కొత్త రేషన్ కార్డులను జారీ చేసింది. రాష్ట్రంలో 3.38 కోట్ల మందికి ప్రతి లబ్దిదారుడికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తోంది. 22,500 కోట్ల రూపాయలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలన్న లక్ష్యంతో ముందుకు పోతున్నాం. మహిళలకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక బృందాలను వ్యాపారస్తులుగా మార్చేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే మహత్తర చర్యలతో ముందుకు వెళుతున్నాం. మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 269.68 కోట్ల జీరో టికెట్లు జారీ చేయగా, తద్వారా రూ. 9,222 కోట్లకు పైగా మహిళలు ఆదా చేసుకున్నారు. మహాలక్ష్మి పథకంలో 42.90 లక్షల కుటుంబాలకు సబ్సిడీపై 500 రూపాయలకు ఎల్ పీజీ సిలిండర్ అందిస్తున్నాం. గృహజ్యోతి కింద పేదల గృహాలకు 200 యూనిట్లలోపు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్న కార్యక్రమంవల్ల 53.09 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయి. విద్యా రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టి నూతన విద్యా విధానానికి కమిటీని ఏర్పాటు చేసింది. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీల్లో డైట్, కాస్మెటిక్ ఛార్జీలను 212 శాతం పెంచాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోంది. యువతలో నైపుణ్యతను పెంచడానికి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ స్థాపించడం, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం జరిగింది. రాష్ట్రంలో పేద కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్న లక్ష్యంతో వైద్య రంగాన్ని బలోపేతం చేస్తోంది. వైద్య రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి 11 వేల కోట్లు ఖర్చు చేస్తోంది. వరంగల్ హెల్త్ సిటీ, సనత్‌నగర్, అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్, నిమ్స్ విస్తరణ, ఉస్మానియా కొత్త ఆసుపత్రి నిర్మాణం, 17 మెడికల్ కాలేజీల నిర్మాణం వంటివి ఈ ఏడాది చివరి నాటికి సేవలను అందుబాటులోకి తేవాలన్న కృతనిశ్చయంతో ఉంది. పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల చెంతకు తీసుకెళ్లడానికి ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యాచరణను ప్రారంభించింది. ప్రజల ఫిర్యాదులను పరిష్కరించాడనికి ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తోంది. ప్రజావాణిలో ఇప్పటివరకు 64,697 అర్జీలు అందగా, డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థ ద్వారా ఇప్పటివరకు 47,670 విజ్ఞప్తులను పరిష్కరించాం. సామాజిక న్యాయమే లక్ష్యంగా, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించాం. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడంలో ముందడుగు వేసి 59 ఎస్సీ కులాలను రిజర్వేషన్ వర్గీకరణ పూర్తి చేసింది. మాదక ద్రవ్యాల ముప్పు నుంచి విముక్తి కల్పించాలన్న దృఢనిశ్చయంతో ఈగల్ ఏర్పాటు చేశాం. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత కోసం పీఎస్సీని పునరుద్ధరించడమే కాకుండా రికార్డు సమయంలో 67,763 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి దేశానికే ఆదర్శంగా నిలిచాం. సినిమా రంగంలో ప్రతిభను గుర్తించడానికి గద్దర్ ఫిల్మ్ అవార్డుల ప్రారంభం, తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వ సంరక్షణలో భాగంగా దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించడమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన పుణ్య క్షేత్రాల అభివృద్ధి, వచ్చే ఏడాది జరగబోయే గోదావరి పుష్కరాలకు బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టాం. తెలంగాణ రాష్ట్రం ఒక చారిత్రక మార్పు దశలో నిలబడింది. ప్రజా ప్రభుత్వం ఎంచుకునే ప్రతి పాలసీ, అమలు చేసే ప్రతి కార్యక్రమం, చేపడుతున్న ప్రతి సంస్కరణ ఈ ప్రాంత ప్రజలకు అవకాశాలను సృష్టిస్తుంది. సమ్మిళిత వృద్ధి దిశగా వారిని నడిపించి మరింత శక్తివంతులుగా తయారు చేస్తుంది. రాష్ట్ర సమగ్ర, సమ్మిళిత, సంపూర్ణ అభివృద్ధిపై ప్రభుత్వం చాలా స్పష్టతతో ఉంది. అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో ప్రభుత్వాన్ని ఎవరూ ఆపలేరు" అని గవర్నర్ గారు అన్నారు.

# యువగళంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా
# 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణలో మంత్రి లోకేశ

మొదటి పేజి తరువాయి



ఆయన త్యాగం గుర్తుకురావాలనే ఉద్దేశంతో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' అని సూచించాను. ఈ విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళుతుంది" అని వివరించారు.

యువగళం హామీని నిలబెట్టుకున్నా

తాను తెలుగువాడినని, ఆంధ్రప్రదేశ్ పౌరుడినని గర్వంగా చెప్పుకుంటున్నానని, ఆ గౌరవాన్ని మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు అని లోకేశ్ అన్నారు. "యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను అనేకసార్లు కలిసి వారి సమస్యలు చర్చించాను. వారికిచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన హామీని ఇంత తక్కువ సమయంలో నిలబెట్టుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ విగ్రహంలోని 58 అడుగులు, ఆయన చేసిన 58 రోజుల దీక్షకు సంకేతం. మనం ఒక్కరోజు ఉపవాసం ఉండటానికే ఇబ్బంది పడతాం. అలాంటిది ఒక రాష్ట్రం కోసం ఆయన 58 రోజులు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఈ చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత" అని లోకేశ్ ఉద్ఘాటించారు. కేవలం 194 రోజుల్లోనే విగ్రహ ఏర్పాటు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వాన్ని, ట్రస్ట్ సభ్యులను, అధికారులను ఆయన అభినందించారు.

నిత్య పోరాటయోధుడు పొట్టి శ్రీరాములు

పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్మరించుకుంటూ, ఆయన నిత్య పోరాటయోధుడని లోకేశ్ కొనియాడారు. "ఆయన స్వార్థం లేని ఉద్యమాలు చేశారు. గాంధీజీతో కలిసి సబర్మతి ఆశ్రమంలో పనిచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలుకు వెళ్లారు. నెల్లూరులో దళితుల ఆలయ ప్రవేశం కోసం, అంటరానితనంపై పోరాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడకపోవడం మహాపాపం అని ప్రకటించి, 'వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం' అని నిశ్చయించుకున్నారు. దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే రోడ్డు మీదే చేస్తానన్న ఆయన స్ఫూర్తి నా యువగళం పాదయాత్రకు ప్రేరణగా నిలిచింది" అని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. 1952 అక్టోబర్ 19న మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినప్పుడు 53.9 కిలోల బరువున్న పొట్టి శ్రీరాములు, 58వ రోజుకు 38.1 కిలోలకు పడిపోయారని, అయినా వెనకడుగు వేయకుండా ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని లోకేశ్ వివరించారు. ఆయన ప్రాణత్యాగం కోట్ల మందిని కదిలించి, ఢిల్లీని దిగివచ్చేలా చేసిందని, ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.

భారతదేశ చిత్రపటాన్ని మార్చిన మహనీయుడు

ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ వ్యాసాన్ని ఉటంకిస్తూ, "పొట్టి శ్రీరాములు గారి దీక్ష తర్వాతే భారతదేశ చిత్రపటంపై భాషా ప్రయుక్త రాష్ట్రాల రేఖలు ఏర్పడ్డాయని గుహ అన్నారు. అందుకే ఆయనను 'భారతదేశ మెర్కాటర్'గా అభివర్ణించారు. 16వ శతాబ్దంలో ప్రపంచ పటాన్ని రూపొందించిన భౌగోళిక శాస్త్రవేత్త మెర్కాటర్. అంతటి గొప్ప వ్యక్తి చరిత్రను దేశం గుర్తుంచుకునేలా ఈ విగ్రహం దోహదపడుతుంది" అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి రోశయ్యను స్మరించుకున్న లోకేశ్, ఆయన రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్ కోరిక మేరకు పొట్టి శ్రీరాములు పేరు మీద స్మారక నాణెం విడుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని లోకేష్ వెల్లడించారు. రాబోయే 12 నెలల్లో స్మృతివనం, ఫొటో గ్యాలరీ, మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్. సవిత, టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, అధికారులు, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# ఎల్‌పీజీ సంక్షోభంపై కేంద్రం అబద్ధాలు చెబుతోంది

న్యూఢిల్లీ: ఇరాన్ వార్‌తో దేశంలో ఎల్‌పీజీ గ్యాస్ లభ్యంత గందరగోళంగా మారింది. సోమవారం పార్లమెంటులో ఈ సంక్షోభంపై దుమారం రేగింది. ఒకవైపు ఎల్‌పీజీ కొరతలేదని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి ఆందోళనగా కరంగా ఉందని కాంగ్రెస్ నేత మల్లికార్జున్ ఖర్గే విమర్శలు గుప్పించారు. దీంతో ప్రతిపక్ష నాయకుడు (ఎల్ఓపి) మల్లికార్జున్ ఖర్గే, జె.పి. నడ్డా మధ్య వాగ్వాదంచోటు చేసుకుంది. జీరో అవర్ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, గల్ఫ్ యుద్ధం మరియు హోర్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ఎల్‌పిజి సరఫరాపై ఆందోళనలు చెలరేగుతున్న నేపథ్యంలో, కాంగ్రెస్ కేంద్రంపై మండిపడింది. రాజ్యసభలో ఎల్‌పిజి సంక్షోభ అంశాన్ని లేవనెత్తిన మల్లికార్జున్ ఖర్గే సిలిండర్ల ప్యానిక్ బుకింగ్‌పై ఖర్గే విమర్శలు గుప్పించారు. ఎల్‌పిజి సమస్య మధ్యతరగతి, రెస్టారెంట్లు, హాస్టళ్లు , వాణిజ్య వినియోగ దారులను ప్రభావితం చేస్తోంది. ప్రస్తుత పరిస్థితిలో, ఎల్‌పిజి లభ్యత, ధర స్థిరత్వం తీవ్రమైన సమస్యలుగా మారాయనే విషయాన్ని కేంద్రం గుర్తించాలన్నారు. కేంద్ర పెట్రోలియం మంత్రి ఎల్‌పిజి కొరత లేదని లోక్‌సభలో ప్రకటించిన వైనాన్నిఆయన ఎద్దేవా చేశారు. ప్రభుత్వం చెబుతున్న వాదనలు తప్పు అని వాస్తవాలు రుజువు చేస్తున్నామని మండిపడ్డారు. హార్ముజ్ జలసంధి దిగ్బంధనంతో తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని ప్రభుత్వం సరిగ్గా నిర్వహించలేదని ఖర్గే ఆరోపించడంతో జీరో అవర్ సమయంలో ఘర్షణ చెలరేగింది. దేశవ్యాప్తంగా ఎల్‌పిజి సిలిండర్ల



తీవ్ర కొరతకు ప్రభుత్వమే కారణమని ఖర్గే అన్నారు. మధ్యతరగతి , పేద కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయని అన్నారు. రెస్టారెంట్లు, హాస్టళ్లు కమ్యూనిటీ కిచెన్‌లను మూసివేయాల్సి వచ్చిందని, ఎల్‌పిజి సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతున్నారని ఆయన పేర్కొన్నారు. దేశంలో 60 శాతం ఎల్‌పిజి దిగుమతి అవుతుందని, ఇందులో 90 శాతం సరఫరా హోర్ముజ్ జలసంధి ద్వారా జరుగుతుంద న్నారు. ప్రపంచ చమురు సంక్షోభానికి దారితీసే కీలకమైన సముద్ర మార్గం ఇది అని అన్నారు. ఎల్‌పిజి సరఫరాపై కేంద్రం ముందస్తు ప్రణాళిక వేసుకుని ఉంటే, ఈపరిస్థితి తలెత్తేది కాదన్నారు. ఖర్గే ఎరువుల సరఫరా కొరతను కూడా ఎత్తిచూపారు. అలాగే సిలిండర్ కోసం వెయిటింగ్ సమయాన్ని కూడా 21 - 25 రోజులకు పెంచారు, ఇది, బ్లాక్ మార్కెటింగ్‌కు దారితీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం ప్రభుత్వ పేలవమైన ప్రణాళిక నిదర్శనమని, ఇది విదేశాంగ విధానంపై కూడా ప్రశ్నలను లేవనెత్తుతుదని ఖర్గే మండిపడ్డారు. ప్రణాళిక లేకపోవడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి దేశంలో ఎల్‌పిజి సరఫరాపై తప్పుడు సమాచారం ఇస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆరోపించారు.

నడ్డా కౌంటర్

ఖర్గే విమర్శలతో సభలో వేడి రాజుకుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, నడ్డా కూడా స్పందించారు. జీరో అవర్ కారణంగా సభ్యులు ప్రజా సమస్యలపై లేవనెత్తాల్సిన అవసరం ఉందని, చైర్ జోక్యం చేసుకోవాలని నడ్డా కోరారు. సభలో తీవ్రమైన అంశాలపై చర్చలు జరుగుతున్నపుడు వాటిపై శ్రద్ధపెట్టకుండా ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నాయని ఆరోపించారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు ఝా+ సమస్యపై మాట్లాడకుండా ఇతర అంశాలపై మాట్లాడటానికే మొగ్గు చూపారంటూ రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు.

ప్రతిపక్షాల ఆందోళన

అయితే ప్రతిపక్షాలు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా, ఝా+ సంక్షోభం విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడిని కొనసాగించాయి. ప్రతిపక్షాల వైపు నుంచి గందరగోళం కొనసాగుతుండగానే, సభ చైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ముగించాలని ఖర్గేను కోరారు. ఖర్గే చేసిన ఆరోపణలకు బదులిస్తూ, నడ్డా ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగారు. క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు అసలు ఈ సంక్షోభం దేశం వల్ల కాదని, ప్రపంచవ్యాప్త కారణాల వల్లే తలెత్తిందని పేర్కొన్నారు. కాగా దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తులు మరియు వంట గ్యాస్ నిరంతరాయంగా లభ్యతను నిర్ధారించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.

# మరుసటి రోజే గ్యారెంటీ డెలివరీ.. తపాలా శాఖ నుంచి సరికొత్త సర్వీస్




దీని ద్వారా అత్యవసరమైన పార్శిళ్లను కేవలం 24 గంటల్లోనే గ్యారెంటీగా డెలివరీ అందించనుంది. కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొంటారు. తొలి దశలో ఈ '24 స్పీడ్ పోస్ట్' సేవలు దేశంలోని ఆరు ప్రధాన మెట్రో నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్‌లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలతో పాటు, మరుసటి రోజు డెలివరీ అందించే '24 స్పీడ్ పోస్ట్', రెండు రోజుల్లో డెలివరీ అందించే '48 స్పీడ్ పోస్ట్' సేవలను కూడా ప్రవేశపెడుతున్నారు. వీటికి ప్రత్యేక ప్రాసెసింగ్ విండోలు, విమానాల్లో ప్రాధాన్యత కల్పించనున్నారు. ఈ కొత్త సేవల్లో ఓటీపీ ఆధారిత సురక్షిత డెలివరీ, ఎస్ఎంఎస్ అలర్ట్‌లతో కూడిన ఎండ్-టు-ఎండ్ ట్రాకింగ్ సదుపాయం కూడా కల్పిస్తున్నారు. వ్యాపార వినియోగదారుల కోసం 'బై నౌ పే లేటర్' సదుపాయం, బల్క్ బుకింగ్స్‌పై ఉచిత పికప్, ఏపీఐ ఇంటిగ్రేషన్ వంటివి కూడా అందిస్తున్నట్లు కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒకవేళ డెలివరీలో ఆలస్యం జరిగితే 'మనీ బ్యాక్ గ్యారెంటీ' కూడా ఇస్తామని, ఇది ఇండియా పోస్ట్ ప్రీమియం సేవలను మరింత బలోపేతం చేస్తుందని వివరించింది. దేశవ్యాప్తంగా పార్శిల్, ఈ-కామర్స్ రంగంలో సేవలను విస్తరించి, ఓ ప్రధాన లాజిస్టిక్స్ సంస్థగా మారేందుకు తపాలా శాఖ అనేక చర్యలు చేపడుతోందని ఈ నెల మొదట్లో మంత్రి పెమ్మసాని లోక్‌సభలో వెల్లడించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఇప్పుడు ఈ నూతన సేవలను అందుబాటులోకి తెస్తున్నారు.

# భక్తులకు మనవి బుధవారం 18 3 2026 నాడు ఉగాది అమావాస్య సందర్భంగా



కాలసర్ప దేవాలయంలో రాహు కేతు సహిత సర్పదోష నివారణ పూజలు జరుపబడుచున్న వి, ఇందులో భాగంగా ఉదయం 9 గంటల నుండి 1, వరకు విశేష పూజా కార్యక్రమంలో భాగంగా నవగ్రహ ఆరాధన సర్ప సూక్త పారాయణము నవగ్రహ హోమము దత్త హోమము సర్పహోమము కుజ గ్రహ కుజదోష నివారణకు హోమము రాహుకేతు హోమము నక్షత్ర హోమము వివిధ దేవత మూలమంత్ర మాల మంత్ర సహిత హోమములు మరియు మానసా దేవి సహిత ప్రత్యంగిరా హోమము జరుపబడుచున్నది ఈ కార్యక్రమంలో అన్నదానం ఏర్పాటు చేయడం జరిగిందిఈ పూజలో పాల్గొను భక్తులు మీ గోత్రము పేరు తెలియజేసి సంప్రదించగలరు 9010892893 టెంపుల్ నెంబర్

## పదవ తరగతి పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు మొట్టల దీపక్ (మాదిగ).

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుభోదయ) మార్చి 16.:సిరికొండ మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు మొట్టల దీపక్(మాదిగ) శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైన మలుపు అని, కాబట్టి విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండ ప్రశాంతంగా పరీక్షలు రాయలని ఆయన పిలుపునిచ్చారు. ధైర్యంగా పరీక్షలు ఎదుర్కోండి. విద్యార్థులు పరీక్షలను ధైర్యంగ ఎదుర్కోవలని, అనవసరమైన ఒత్తిడికి లోను కాకూడదని దీపక్ మాదిగ సూచించారు. తాము ఇప్పటి వరకు చదివిన విషయలను పునశ్చరణ చేసుకుని, సమయపాలన పాటిస్తూ సమాధానలు రాయలని కోరారు. ఒక పరీక్ష ఆశించిన స్థాయిలో రాయ లేకపోతే, దాని గురించి ఆలోచించి తదుపరి పరీక్షలను పాడుచేసుకోకూడదని ఆయన హితవు పలికారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ పరీక్షల సమయంలో విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల కూడ శ్రద్ధ వహించాలని దీపక్ మాదిగ గుర్తుచేశారు. సమయనికి పౌష్టికాహారం తీసుకోవలని, సరిపడ నిద్రపోవలని సూచించారు. ఇది మెదడు చురుగ్గా పనిచేయడనికి మరియు పరీక్షలపై దృష్టి పెట్టడనికి సహాయపడుతుందని ఆయన అన్నారు. తల్లిదండ్రుల పాత్ర విద్యార్థులకు అవసరమైన మానసిక మరియు నైతిక మద్దతు ఇవ్వడంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని దీపక్ మాదిగ పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులను ఒత్తిడికి గురి చేయకుండ, వారికి సానుకూల వాతావరణం కల్పించాలని కోరారు. అలాగే, విద్యార్థులకు అవసరమైన పరీక్షా సామాగ్రిని ముందుగానే సమకూర్చుకోవలని సూచించారు. భవిష్యత్తుపై నమ్మకం 10వ తరగతి పరీక్షలు కేవలం ఒక మెట్టు మాత్రమేనని, వాటి తర్వాత విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని దీపక్ మాదిగ విశ్వాసం వ్యక్తం చేశారు. విద్యార్థులు తమపై నమ్మకంతో ముందుకు సాగాలని, విజయం సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు. అలాగే, పరీక్ష కేంద్రాలలో కూడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ అధికారులు తగిన చర్యలు తీసుకోవలని ఆయన కోరారు.

# సంకటాల నుండి విముక్తి కలిగించేదే హనుమాన్ చాలీసా పారాయణ

**శ్రీధరానంద భారతీ స్వామి, వేద పునీతనంద భారతీ స్వామి ఉద్బోధ.**

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం**



(నేటిశుభోదయ) మార్చి 16. :భీంగల్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో హనుమాన్ చాలీసా శతవారల విజయోత్సవ ఆధ్యాత్మిక మహాసభను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైదిక ధ్యాన యోగ ఆశ్రమం వ్యవస్థాపకులు, నిత్యాగ్నిహోత్రులు, వైదిక పండితులు ఆచార్య శ్రీధరానంద భారతీ స్వామి, వైదిక పురోహితులు, అనువాదకులు, ఆధ్యాత్మిక ప్రవచన వక్త, వేద పునీతానంద భారతీ స్వామి ప్రధాన వక్తులుగా విచ్చేశారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకారులు జ్యోతి ప్రకాశనం చేసి భక్తులను, ధార్మికులను ఉద్దేశించి అమృత ప్రవచనం చేశారు. సత్సంగాన్ని నిర్వహించారు. భజన కీర్తనలను ఆలపించారు. హనుమాన్ చాలీసాను సామూహికంగా పారాయణం చేశారు. తదనంతరం స్వాములు ప్రసంగిస్తూ తమ ప్రసంగంలో హనుమాన్ చాలీసా పారాయణం చేయడం వల్ల భయం, ఆందోళనలు తొలగిపోయి మానసిక ప్రశాంతత, అపారమైన ఆత్మవిశ్వాసంతో పాటు దైవిక రక్షణ లభించి, శని దోషాలను దుష్టశక్తుల ప్రభావాన్ని తొలగిస్తుంది అని అన్నారు. అంతేకాకుండా ఆరోగ్యంతో పాటు సంకటాల నుండి విముక్తి లభిస్తుందని వివరించారు. అందుకే నిత్యం హనుమాన్ చాలీసా చదవడం వలన జీవితంలో విజయం, సకల శుభాలు కలుగుతాయి అని అన్నారు. కార్యక్రమనికి ప్రముఖ వ్యాఖ్యాత కంకణల రాజేశ్వర్ వ్యాఖ్యనం చేశారు. కార్యక్రమంలో నడుకుడ గంగసాయన్న, మందం భూమేశ్వర్, శారదాశ్రం పీరి గంగాధర్, రాగి రమేశ్, కనక దాసు, చింతలూరి గంగాధర్, గజ్జెల నీలకంఠం, కొట్టూరు విజయ్, కొట్టూరు కిషన్, ధర్మజగరణ గంగాధర్, కౌన్సిలర్ పర్స అనంతరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జే.జే.నర్సయ్య, ఈశ్వర్ సాయి, వుప్పల నవీన్, అమరవాజి మంజుల, లక్ష్మీ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మండలకేంద్రంలో ఆకాశన్నంటిన చికెన్ మాంసం ధరలు.

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి ధర్పల్లి మండలం**



(నేటిశుబోదయ)మార్చి 16.:ధర్పల్లి మండలకేంద్రంలో బాయిలర్ చికెన్ ధరలు ఆకాశన్ని అంటుతున్నాయి. గత కొద్ది రోజుల కిందట కిలో ధర 260రూపాయలు ఉండగా ప్రస్తుతం కిలో ధర 300రూపాయలకి చేరుకుంది. పెండ్లిళ్ళు, ఇతర ఫంక్షన్లు సీజన్ కావడం, వేసవికాలం సీజన్ ప్రారంభమైనందున చికెన్ ధరలు చాలా పెరిగాయని విక్రయదారులు చెబుతున్నారు. కోడికూర తినాలంటే ఎంతో వ్యయంతో కూడుకున్నదని కొనుగోలుదారులు వాపోతున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కే. కిరణ్ కుమార్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పక్కనే ఖాళీగా ఉన్న ప్రభుత్వ బీసీ హాస్టల్ భవనంలోకి మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణ వేదిక నుంచి ఖమ్మం మూడవ టౌన్ ప్రాంతం గాంధీ చౌక్ లో ఉన్న ఈద్గాను మరమ్మత్తులు, గోడ నిర్మాణం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్డిఓకు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం కోష్టాల గ్రామానికి చెందిన వార్డు సభ్యులు వి. సాంబయ్య గ్రామ సర్పంచ్ తన ఇష్టానుసారంగా నర్సరీ మొక్కలను పెంచుతున్నారని గ్రామానికి నష్టం జరుగుతుందని నివారించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైరా ఎంపిడిఓ, డి.ఎల్.పి.ఓ. కు రాస్తూ విచారించి తగుచర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల ఐదు నెలల వేతనాలు చెల్లించాలి

**- వేతనాలు అందక అవస్థలు పడుతున్న స్పందించని ప్రభుత్వం**

**- ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే చాంద్ పాషా**



జూలూరుపాడు , నేటి శుభోదయ :: ఈ గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు ఐదు నెలల నుంచి వేతనలు లేక అల్లాడుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవటం లేదని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే చాంద్ పాషా విమర్శించారు. ఈ గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు గ్రామ పంచాయతీయులకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేయటం, ధ్రువపత్రాల జారీ, ప్రభుత్వ పథకాలు దరఖాస్తులతో పాటు ఎన్నికల విధుల్లో రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేశారు. జిల్లా వ్యాప్తంగా 83 మంది ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్నారు. సకాలంలో జీతాలు రాక కంప్యూటర్ ఆపరేటర్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలు గడవని పరిస్థితిలో ఉన్నారని, ప్రభుత్వం తక్షణమే స్పందించి కేవలం జీత భత్యాలతోనే జీవనం సాగిస్తున్న పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల వేతనాలు విడుదల చేయాలని కోరారు.

## సిపిఎం వైరా డివిజన్ కార్యాలయం బోడేపూడి భవన్‌కు కుర్చీలు, టేబుల్, చైర్ అందజేత



వైరా, నేటి శుభోదయ ::: సిపిఎం వైరా డివిజన్ కార్యాలయం బోడేపూడి భవన్ కు దివంగత బండారు నాగమణి జ్ఞాపకార్థంగా, ఆమె భర్త వైరా పట్టణ ప్రముఖులు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు రామ్మోహనరావు 20 కుర్చీలు, ఒక టేబుల్, ఒక చైర్ ను అందించారు.ఈ సామగ్రిని బండారు రామ్మోహనరావు పార్టీ కార్యాలయంలో సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం కి అందజేశారు.ఈ సందర్భంగా బండారు నాగమణి జ్ఞాపకార్థంగా కుర్చీలు, టేబుల్, చైర్ అందించిన బండారు రామ్మోహనరావు కుటుంబ సభ్యులకు సిపిఎం వైరా డివిజన్ కమిటీ హృదయపూర్వక అభినందనలు తెలిపింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరావు, మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ కిన్నెర కృష్ణ, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, మాడపాటి మల్లికార్జునరావు, అమరనేని కృష్ణ, మైకేల్, వాసు తదితరులు పాల్గొన్నారు ;

# మే 20న ఐఎఫ్ డబ్ల్యూజే ఎన్నికలు

**- కేంద్ర సహాయ ఎన్నికల అధికారిగా మామిడి సోమయ్య**

**- ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ**

**- ఈనెల 26 వరకు నామినేషన్లు**

హైదరాబాద్, నేటి శుభోదయ ::: ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) దేశవ్యాప్త ఎన్నికల షెడ్యూల్ ను ఆ సంఘం ప్రధాన ఎన్నికల రిటర్నింగ్ అధికారి (సీఆర్వో) సంతోష్ చతుర్వేది విడుదల చేశారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కౌన్సిలర్లు, అనుబంధ జర్నలిస్టు సంఘాల ప్రతిని ధులు ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ సంఘం జాతీయ అధ్యక్ష ఎన్నికలు మే 20న ఢిల్లీలో జరుగుతాయి. ఎన్నికల నిర్వహణకు రాష్ట్రాల వారీగా ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నియామకం కొనసాగుతుంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఎఫ్ డబ్ల్యూజే ప్రతినిధి, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కేంద్ర సహాయ ఎన్నికల అధికారి (ఏసీఆర్వో) గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మీడియాతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రెండేళ్లకోసారి ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఐఎఫ్ డబ్ల్యూజే ఎన్నికలు సజావుగా జరిగేలా తనను ఏసీఆర్వో గా నియమించడం అభినందనీయమని, తనకు అప్పగించిన ఈ బాధ్యతను సంఘం నియమ, నిబంధనల మేరకు నిజాయితీగా అమలు చేస్తానని అన్నారు. జాతీయ అధ్యక్షుడి ఎన్నికతో పాటు రాష్ట్రాల వారీగా జాతీయ మండలి సభ్యులు, రాష్ట్ర ప్రతినిధుల ఎన్నిక కూడా జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 16 నుంచి 26వ తేదీ వరకు నామినేషన్ ల స్వీకరణ, 28న నామినేషన్ల పరిశీలన, ఏప్రిల్ 5న నామినేషన్ల ఉపసంహరణ, మే 20న పోలింగ్ జరుగుతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 12 మంది జాతీయ మండలి సభ్యులు, మరో 12 మంది రాష్ట్ర ప్రతినిధుల ఎన్నిక జరుగుతుందని తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం పర్యటనలో భాగంగా రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి సోమవారం కేశవాపురం గ్రామాన్ని సందర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు లెనిన్ తండ్రి పోటు సీతయ్య ఇటీవల పరమపదించిన సందర్భంగా ఆమె వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీతయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, ముఖ్యంగా లెనిన్ తల్లి తో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రామబ్రహ్మం కూడా పాల్గొన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులు, వార్డ్ మెంబర్లు రేణుక చౌదరిని కలిసి వివిధ స్థానిక సమస్యలపై చర్చించారు

# యేన్కెపల్లీ గ్రామంలో రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనచేసిన

**మర్పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ వై.మహేందర్ రెడ్డి**

**కోస్గి సురేందర్ మోమిన్పేట మండల సర్పంచ్ అధ్యక్షుడు**



నేటి శుభోదయ వికారాబాద్ 16మార్చి :వికారాబాద్ జిల్లా మోమిన్పేట మండలంలోని యేన్కెపల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై. మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధికి ఇలాంటి మౌలిక సదుపాయాలు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా మలయ్య, డీఆర్డీఓ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, ఎంపీవో యాదగిరి, గ్రామ సెక్రటరీ తిరుపతమ్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే గ్రామ ఉపసర్పంచ్ అబ్దుల్ మన్నన్, గ్రామ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోస్గి సురేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు అధికారులు మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు

# భక్తులకు శుభవార్త



ఖమ్మం, నేటి శుభోదయ :: తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ (టీజీఎస్ ఆర్టీసీ) ఖమ్మం డిపో నుంచి వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో జరిగే ఏడు వారాల వెంకన్న స్వామి దర్శనానికి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. భక్తులు భారీగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్తున్న నేపథ్యంలో, ఖమ్మం డిపో నుంచి ప్రతి శుక్రవారం రాత్రి ప్రత్యేక డీలక్స్ బస్సు నడపాలని నిర్ణయించారు. ఈ బస్సు ఖమ్మం నూతన బస్టాండ్ నుండి ప్రతి శుక్రవారం (20-03-2026) రాత్రి 8.00 గంటలకు బయలుదేరి, శనివారం తెల్లవారుజామున 2.00 గంటలకు వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంటుంది.భక్తులందరూ స్వామివారి దర్శనం చేసుకున్న అనంతరం ఉదయం వాడపల్లి నుంచి తిరిగి బయలుదేరి ఖమ్మం చేరుకుంటారు. ఈ సర్వీసుకు రానుపోను పూర్తి ట్రిప్ ఛార్జీ పెద్దలకు రూ.900, పిల్లలకు రూ.470గా నిర్ణయించారు.ఖమ్మం, వైరా, తల్లాడ, కల్లూరు పరిసర ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.మరింత సమాచారం కోసం 9136446666 నంబర్‌కు ఫోన్ చేస్తే వివరాలు అందించడంతో పాటు ఇంటి వద్ద నుంచే సీటు బుకింగ్ సౌకర్యం కూడా కల్పిస్తారు. అలాగే ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ కోసం టిజిఎస్, ఆర్ టి సి, అన్ లైన్ టిక్కెట్ బుకింగ్ పోర్టల్ డబ్లూ డబ్లూడబ్లూ, టిజిఎస్ ఆర్ టి సి బస్. ఇన్ వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు.

# అప్రెంటిస్‌షిప్‌లతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయా

**- లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్న**

**- శిక్షణ అనంతరం 72 శాతం మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయంటూ కేంద్రం వెల్లడి**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: పరిశ్రమల్లో నైపుణ్య శిక్షణతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెంచే లక్ష్యంతో అమలు చేస్తున్న జాతీయ అప్రెంటిస్‌షిప్ ప్రోత్సాహక పథకం (ఎన్ఏపీఎస్) ఫలితాలపై లోక్‌సభలో చర్చ జరిగింది. పథకం అమలు పరిస్థితులు, అప్రెంటిస్ నియామకాల లక్ష్యాలు, సాధించిన గణాంకాలపై ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మలి విడత బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత ఆర్థిక సంవత్సరం మరియు ఈ ఏడాదికి సంబంధించి అప్రెంటిస్‌ల నియామకాలు ఎంతవరకు జరిగాయి? ఏ రంగాల్లో శిక్షణ అందిస్తున్నారు? యువతకు ఉపాధి అవకాశాల పెంపులో ఈ పథకం ఎంతవరకు సహకరిస్తోందని ఆయన అడిగారు.దీనికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి లిఖిత సమాధానం ఇచ్చారు. అప్రెంటిస్‌లకు చెల్లించే కనీస భృతిలో 25 శాతం వరకు (గరిష్ఠంగా నెలకు రూ.1500) కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం అందిస్తోందని తెలిపారు. ఈ మొత్తాన్ని నేరుగా డీబీటీ ద్వారా అప్రెంటిస్‌ల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు చెప్పారు. - లక్ష్యాలు నియామకాలు 202425 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం 12 లక్షలు కాగా 9.85 లక్షల మంది అప్రెంటిస్‌లను నియమించినట్లు తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరంలో లక్ష్యం 13 లక్షలు కాగా, ఇప్పటివరకు 9.24 లక్షల మంది అప్రెంటిస్‌లను నియమించినట్లు చెప్పారు.ఆటోమొబైల్, సమాచార సాంకేతిక సేవలు, ఎలక్ట్రానిక్స్, రిటైల్, తయారీ, పర్యాటకం, టెలికాం, సరుకు రవాణా తదితర రంగాల్లో అప్రెంటిస్ శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. 72 శాతం అప్రెంటిస్‌లు శిక్షణ అనంతరం పూర్తి స్థాయి ఉద్యోగ అవకాశాలు పొందినట్లు వెల్లడైందన్నారు.- వ్యవస్థ బలోపేతానికి చర్యలు అప్రెంటిస్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు భృతిలో 36 శాతం పెంపు, మిశ్రమ శిక్షణ విధానం, వికలాంగులకు అవకాశాలు, కొత్త రంగాల్లో అప్రెంటిస్ అవకాశాల విస్తరణ వంటి చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

## వీబీజీరామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

**: డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి**

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలి.**



గజ్వేల్ నియోజకవర్గం 16 మార్చి 2026 : నేటి శుభోదయ:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని, ప్రజల హక్కులను తిరిగి కల్పించడంతోపాటు పంచాయతీల పాలనాధికారాన్ని పునరుద్ధరించాలని, వీ బీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం అంబర్ పేట గ్రామంలో ఉపాధి హామీ లబ్ధిదారులతో సామూహిక సంప్రదింపు, సంతకాల సేకరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి కుమార్ యాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారులను నిర్వీర్యం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ



గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దించాలని, వి బి జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. ఉపాధి హక్కు పథకం వలన గతంలో ప్రజలు సంవత్సరానికి వంద రోజులు పని హక్కు ఉండేదని, కానీ ఇప్పుడు వి బి జి రామ్ చట్టం వలన కూలీల పని అవకాశాలు తగ్గి, తక్కువ వేతనాలకు పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, మాజీ ఎంపీటీసీ సదానంద రెడ్డి, అంబర్ పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజాగౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వెంకట యాదవ్, శ్రావణ్ కుమార్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు, గ్రామ యువకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మటన్ తింటున్నారు

**- డబ్బులు ఇవ్వడం మర్చిపోతున్నారు**

**- పోలీసులకు ఫిర్యాదు చేయనున్న వ్యాపారి**

కారేపల్లి, నేటి శుభోదయ ::: తిన్నింటి వాసాలను లెక్కపెట్టడం అంటే ఇదేనేమో, గ్రామాలలో డబ్బులు లేకుండా ఏమైనా కార్యక్రమాలు ఉంటే ఆదుకుంటారు. దానిని మానవత్వం అంటారు. మండలంలో మేకలను అమ్మే వ్యాపారుల వద్ద నుంచి అధికార పార్టీ నాయకులు అప్పురూపంలో మేకలు తీసుకెళ్లి కార్యక్రమాలను చేస్తుంటారు. అది సహజం కానీ మేకలను అమ్మే వాళ్లకు పంగనామాలు పెడుతున్నారు. వ్యాపారాలకు లక్షల్లో రావాలని గుసగుసలు వినపడుతున్నాయి. ఓ రౌడీ షీటర్ నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధి ని పిలిపించి తన కొడుకు పుట్టినరోజు వేడుకలు చేసి రెండేళ్లు కావస్తున్న ఇప్పటివరకు నాకు ఆ ప్రజాప్రతినిధి అండదండలు ఉన్నాయని ఏం చేస్తామంటూ బెదిరిస్తున్నట్లు వ్యాపారి ఆ నియోజకవర్గ ప్రజాప్రతినిధికి చెప్పడం జరిగింది. భాగ్యనగర్ తండా, కారేపల్లి, తులిసియా తండ, కొత్త తండా, మేకల తండా ఇలాంటి గ్రామాల నుండి చాలా వరకు మేకలను తీసుకెళ్లి నాన్న ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇటీవల అధికార పార్టీకి చెందిన నాయకులు వివిధ కార్యక్రమాలకు రేపు మాకు ఇస్తామంటూ మేకపోతులను తీసుకొచ్చి కార్యక్రమాలకు ఉపయోగించి దాని తర్వాత ఫోను కూడా తీయడం లేదని వ్యాపారులు బహిరంగంగా చెబుతున్నారు. వివరాలకు వెళితే మండల పరిధిలోని సీతారాంపురం చెందిన వ్యాపారి వద్ద అధికార పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధి కార్యక్రమానికి అంగు ఆర్భాటాలు చేసి చివరికి ఆ వ్యాపారికి డబ్బులు ఇవ్వకుండా ఇష్టానుసారంగా తిప్పుతున్నారు. కనీసం ఇబ్బంది ఉందని చెప్పిన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని ఆ వ్యాపారి అందరితో చెప్పి బాధపడటం కొసమెరుపు. ఇప్పటికైనా పోలీసు వ్యవస్థ వారిపై నిఘా ఉంచి ఆ వ్యాపారికి డబ్బులు ఇప్పించాలని కొందరు వ్యాపారులు బహిరంగంగా తెలుపుతున్నారు.

## తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణస్వీకారం

**మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 16:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహిళ విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ... నూతనంగా తెలంగాణ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా నియమితులైన ఎర్రబెల్లి స్వర్ణ ప్రమాణస్వీకారం మహోత్సవ వేడుకలో పాల్గొన్నట్టుగా తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు జ్యోతి భారత్, రాజేంద్రనగర్ అధ్యక్షురాలు రామారెడ్డి అమృత నాయుడు.

# అధికారులు మొద్దు నిద్ర వీడాలి

- ముందస్తు అడ్మిషన్లు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు ఏవి
- ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలపై దాడులకు సిద్ధం : ఏఐఎస్ఎఫ్




ఖమ్మం, నేటి శుభోదయ :: రాష్ట్రంలో ఇంకా విద్యా సంవత్సరం పూర్తి కాకుండానే ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ ఇంటర్మీడియట్ కళాశాలలు 2026 –2027విద్యా సంవత్సరానికి ముందస్తు అడ్మిషన్ నిర్వహిస్తున్న అధికారులు మాత్రం మొద్దు నిద్ర వీడటం లేదని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు.స్థానిక ఖమ్మం గిరిప్రసాద్ భవన్ లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్, ఇంటర్మీడియట్ కళాశాల లో అప్పుడే అడ్మిషన్ పూర్తయినట్టు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చెప్పడం బాధాకరమన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు రంగురంగు బ్రోచర్లు తో ప్రచారం చేస్తూ తమ కళాశాల తమ పాఠశాలలోనే చేరాలంటూ పిఆర్వోలు ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల పాఠశాలల్లో ముందస్తు అడ్మిషన్ చేస్తే ఫీజులో రాయితీ కల్పిస్తామంటూ విద్యార్థులు తల్లిదండ్రులను మాయమాటలుతో బురుడి కొట్టిస్తున్నారని ఆయన విమర్శించారు.ఫీజుల పేరుతో వసూలు దండయాత్ర కొనసాగిస్తున్నారన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ ఇంటర్నేషనల్ స్కూల్ పేరుతో పుట్టగొడుగుల పుట్టకొస్తున్న ప్రైవేట్,కార్పొరేట్ కళాశాలలు.పాఠశాలలు నియంత్రించడంలో ప్రభుత్వాలు ,ప్రభుత్వాధికారులు గాని దొంద వైఖరిని ప్రదర్శిస్తున్నా యన్నారు. విద్యను సంతలో సరుకుగా మార్చేశాయని అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్ల బుక్స్ కు సపరేటు యూనిఫామ్ సపరేట్ అని ఐఐటి ఫౌండేషన్ సపరేట్ సపరేట్ అని ఇలా రకరకాల బ్రోచర్స్ లో లేని పేర్లతోనే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప ఫీజులు నియంత్రించడంలో విఫలమైందన్నారు. తల్లిదండ్రులు కార్పొరేట్ మోజు ప్రైవేట్ విద్యా సంస్థలకు కాసులు వసూలకు అవకాశంగా మారిందన్నారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరలేపుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి ముందస్తుగా అడ్మిషన్స్ నిర్వహించే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు బుర్ర మనోజ్, చిన్నంశెట్టి ఆకాష్, జిల్లా నాయకులు పవన్, గోపి, నరేందర్, లోకేష్, భాను, కుమారు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం, విద్యా సంస్థల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక పరికరాలు, వసతుల ఏర్పాట్లు
- విద్యార్థులలో ఇంగ్లీషు భాషా పరిజ్ఞానం పెరిగేలా పకడ్బందీగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అమలు
- 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపుపై ప్రతిరోజు గంట సమయం తరగతులు
- కొణిజర్ల మండలంలోని భవిత కేంద్రం, చిన్న మునగాల లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు (దివ్యాంగులైన) అన్ని రకాలుగా శిక్షణ, సహకారం అందించి సాధారణ పిల్లలకు సమానంగా తీర్చిదిద్దడమే భవిత కేంద్రం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కొణిజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణ గల భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. నూతనంగా మెరుగైన మౌళిక సదుపాయాలతో రూపొందించిన పురోగతి పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. వాల్, పెయింటింగ్, బలహీనమైన పిల్లలకు ఫిజియోథెరపీ, వినికిడి, స్పీచ్ థెరపీ మిషనరీ, కృత్రిమ పరికరాలతో అక్కడ విద్యార్థులకు అందిస్తున్న శిక్షణ, వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు మెరుగుపరచాలని, వివిధ బోధన ఉపకరణాలతో నాణ్యమైన విద్యను అందించి వారి మానసిక అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొణిజర్ల మండలం చిన్న మునగాల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించే ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెండు, మూడవ తరగతి గదులలో విద్యార్థులు



ఇంగ్లీషు అక్షరాలు, పదాల ఉచ్చారణను కలెక్టర్ చదివించారు. అదే ప్రాగణంలో ఉన్న ఆంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు, గర్భిణి మహిళలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం, కోడిగుడ్లు అందించాలని సిబ్బందికి సూచించి, రికార్డు పుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ప్రత్యేక విద్యా విధానం ద్వారా దివ్యాంగులైన పిల్లలు మానసికంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. చిన్న వయసులోనే ఈ కేంద్రాల్లో చేర్పించడం ద్వారా తల్లిదండ్రుల అవసరం లేకుండా వారి పనులు వారే చేసుకునే స్థాయికి చేరుకుంటారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ప్రభుత్వ అంధుల, బధిరుల పాఠశాల, భవిత కేంద్రాల్లోని దివ్యాంగులైన పిల్లల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్నామని, కావాలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల నైపుణ్యాలు పెంపొందించేందుకు ఆధునిక యంత్రాలు, వసతులతో వివిధ వైకల్యం కలిగిన శారీరకంగా బలహీనమైన వారికి ఫిజియోథెరపీ, మాటలు రాని వారికి స్పీచ్ థెరపి ఇప్పించడం, వినికిడి సక్రమంగా లేని పిల్లలకు వినికిడి పరికరాలు, ప్రత్యేకమైన బోధన ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. భవిత సెంటర్ లలో ప్రతిపాదించిన అభివృద్ధి పురోగతి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, దివ్యాంగ విద్యార్థులకు అనుకూలంగా భవిత సెంటర్లను తీర్చిదిద్దాలని తెలిపారు. అధికారులు అంగన్వాడీ, భవిత సెంటర్ ప్రభుత్వ అభివృద్ధి పనులు, భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, శౌచాలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. అదే విధంగా నిర్మాణంలో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసే విధంగా గుత్తేదారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శిధిలావస్థ లో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి వాటి స్థానంలో నూతనంగా మంజూరైన భవనాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏ విషయంలో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని, పాఠశాల ఆదనపు తరగతి గదులు నిర్మాణాల ఏర్పాటులో జాప్యం చేయకూడదని ఇదివరకే అనుమతులు ఇచ్చిన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి విద్యార్థికి చదివే సామర్థ్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. విద్యా ప్రమాణాల పెంపుదలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. విద్యార్థులకు ముందుగా చదవడం, చదివింది అర్థం చేసుకోవడం అనే నైపుణ్యాలు రావడం చాలా కీలకమని అన్నారు. ఈ



కార్యక్రమంలో సిఎంఓ ప్రవీణ్ కుమార్, విద్యా శాఖ ఇఇ బుగ్గయ్య, కొణిజర్ల మండల విద్యాధికారి అబ్రహం, హెడ్ మాస్టర్ నాగమల్లేశ్వర రావు, ఏఈ సురేష్, సర్పంచ్ పూనాటి బాబురావు, ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఉవ్వెత్తున ఎగిసి గాన కెరటం గాయని మాలతి

- అభినందన సభలో వక్తలు



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ ::: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గాయనిగా చక్కటి గుర్తింపు పొందిన మాలతి నాయుడు ఉవ్వెత్తున ఎగిసిన గాన కెరటమని మహాత్మాగాంధీ ఫౌండేషన్ చైర్మన్ డా.పులిపాటి ప్రసాద్ అభివర్ణించారు.ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో రచయిత విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ అవార్డుల గ్రహీత వంజా మాలతి నాయుడుకు అభినందన సత్కారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న పులిపాటి మాట్లాడుతూ గాయనిగా ఇప్పటికే ఎంతో ఎదిగిన మాలతినాయుడు మరెన్నో శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.



## విశిష్ట అతిధిగా పాల్గొన్న ఆధ్యాత్మిక గురువు



డా.సెలువోజు చంద్రమౌళి ప్రసంగిస్తూ అనతికాలంలోనే అనేక రికార్డులు సృష్టించడం మాలతికే సాధ్యపడిందని,ఆమెలోని పట్టుదల,సంగీతంపై వున్న శ్రద్ధ మిగతా గాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.32 గంటలపాటు విరామం లేకుండా పాడడమే సంచలనమైతే రెండు రాష్ట్రాలలోని 121 మంది గాయకులను సమీకరించి ఒకచోటకు చేర్చి వారందరితో పాడడమన్నది అద్భుతమని ప్రశంసించారు.అంతకముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఘంటసాల,గద్దల లింగయ్య చిత్ర పటాలకు పుష్ప మాలలను అతిధులు సమర్పించారు.



## పూలజల్లులతో ముంచెత్తిన అభిమానం

గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం పొంది వరల్డ్ రికార్డు సృష్టించిన గాయని మాలతినాయుడును అతిధులు డా.పులిపాటి ప్రసాద్,డా. చంద్రమౌళి, స్వరసుధ మ్యూజిక్ యూనిట్ అధ్యక్ష ఉపాధ్యక్షులు కొమ్రరాజు మాధవరావు, వీరేడ్డి, విద్యాసాగర్, కుటుంబరావు స్వరమాధురి కల్చరల్ యూనిట్ అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు,పున్నయ్య సాయిశ్రీ హోమ్స్ అధినేత కమర్తపు శ్రీధర్,న్యాయవాది వంజాకుల లక్ష్మీనారాయణ ,గాయకులు వెంకటరామారావు సత్కరించగా గాయకులు పద్దు వెంకట్,బాజీ,లక్ష్మీనారాయణ,పాల్వంచ బాలు స్వరాలు బాధ్యులు వసంత్,ఖాశీం బృందంతో పాటు పదుల సంఖ్యలో గాయకులు ఈ వేడుకలో పాల్గొన్నారు. శాలువాలు,నూతన వస్త్రాలు,జ్ఞాపికలు సమర్పించి పూల వర్షాన్ని కురిపించి సన్మాన గ్రహీతపై అభిమానాన్ని చాటుకున్నారు.

# గురువుకు మరణం లేదు

- విద్యార్థుల హృదయాలలో తరతరాలుగా జీవిస్తూనే ఉంటారు

కీర్తిశేషులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రాయల వెంకటేశ్వర్లు ( ఆర్ వి ) సంతాప సభలో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస రావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ వై వి అధ్యక్షతన జరిగిన సభలో ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూగురువు అంటే కేవలం పాఠాలు బోధించే వ్యక్తి మాత్రమే కాదు, తన జీవితాన్నే దీపంగా వెలిగించి చుట్టూ ఉన్న శిష్యుల హృదయాలలో జ్ఞాన వెలుతురు నింపే మహాత్ముడు. అటువంటి ఆదర్శ భావాలతో, అంకితభావంతో సేవలందించిన గురువు రాయల వెంకటేశ్వర్లు ( ఆర్ వి ) విద్యార్థుల మనసుల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయారు.కీర్తిశేషులు రాయల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తిని కేవలం జీవనోపాధిగా కాకుండా, జాతి నిర్మాణానికి అంకితమైన పవిత్ర సేవగా భావించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కామంచికల్లు, జానంపేట, గేట్ కారేపల్లి, ఉన్నత పాఠశాల లో వారు చేసిన బోధనా సేవలు అమూల్యమైనవి. కష్టపడే విద్యార్థిని ప్రోత్సహించడంలో, వెనుకబడిన బాలుడిని ముందుకు నడిపించడంలో, విద్యార్థిలో ఉన్నత లక్ష్యాలను జాగృతపరచడంలో ఆయన చూపిన నిబద్ధత అనన్యసామాన్యమైనది. వారి దగ్గర చదువుకున్న విద్యార్థులు నేడు సమాజంలో ఉన్నత స్థానాలలో సేవలందిస్తున్నారు. ప్రభుత్వ అధికారులుగా, సాఫ్ట్వేర్ ఇంజనీర్లుగా , ఉపాధ్యాయులుగా, సామాజిక కార్యకర్తలుగా, వివిధ రంగాలలో నిపుణులుగా రాణిస్తున్న ఆ మాజీ విద్యార్థులందరూ తమ విజయాల వెనుక స్వర్గీయ రాయల వెంకటేశ్వర్లు స్ఫూర్తి ఉందని గర్వంగా చెప్పుకున్నారు . తమకు జీవిత పాఠాలు నేర్పిన గురువు సంతాప సభకు స్వయంగా హాజరై అశ్రు నయనాల మధ్య శ్రద్ధాంజలి ఘటించారు. ఇది ఒక ఉపాధ్యాయుని జీవితానికి లభించే అత్యున్నత గౌరవం.పిఆర్పిఏ జిల్లా కన్వీనర్ వైవి మాట్లాడుతూ “నిజమైన ఉపాధ్యాయునికి మరణం లేదు. ఆయన విద్య నేర్పిన విద్యార్థుల హృదయాలలో తరతరాలు జీవిస్తూనే ఉంటాడు“ అని పేర్కొన్నారు. రాయల వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ వృత్తికి నిర్వచనంగా నిలిచారని, ఆయన అంకితభావం యావత్ ఉపాధ్యాయ సమాజానికి ఆదర్శమని ఆయన కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న మాజీ విద్యార్థులు తమ ప్రియ గురువుతో గడిపిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వారి ఉదాత్త వ్యక్తిత్వం అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసింది. ఈ సంతాప సభ




కార్యక్రమంలో టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వేలాద్రి, శేషు, కందుల వెంకట్ నరసయ్య , తాళ్లూరు శ్రీకాంత్ , కట్టా శేకర్ రావు, కొత్తా శ్రీనివాసరావు , పి. కొండలరావు , ఎన్ కృష్ణమోహన్ , తాళ్లూరి వేణు , రాయల రవికుమార్ , కళ్యాణపు నాగేశ్వరరావు ,తాతా రాఘవయ్య , రాయల వెంకటేశ్వర్లు , కే కుటుంబరావు, ఎం శంకర్రావు , పి వెంకటప్పయ్య, డి శ్రీనివాసరావు, రాయల సప్తమి, పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు, స్నేహితులు, పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

:పుస్తకాల నర్సింగ్ రావు.



రాజేంద్రనగర్, మార్చి 16 (నేటి శుభోదయ): పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాజేంద్రనగర్ మండల కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మరెడ్డి ఆధ్వర్యంలో బుద్వేల్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి రాష్ట్ర నాయకులు పుస్తకాలు నర్సింగ్ రావు మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మరెడ్డి మాట్లాడుతూ..ఇస్లామిక్ దేశమైన ఇరాన్ పై అమెరికా యుద్ధం చేస్తుంది ఆ కారణంతో క్రూడ్ ఆయిల్ ధరలు కొరత ఉందని గ్యాస్ ధరలు పెంచడం మోదీ ప్రభుత్వానికి అంత మంచిది కాదు అని మండిపడ్డారు.ఇరాన్ భారత మిత్ర దేశమని భారత్ కుఎప్పుడు సహకరిస్తూ వస్తున్న ఇరాన్ ను వదిలేసి అగ్రరాజ్యమైన అమెరికా సంకలో కూర్చోవడం భారత ప్రధాని మోడీకి సరైనది కాదు అని ఇతువు పలికారు.అమెరికా దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ మాటలు వింటే భారతదేశానికి అపారమైన నష్టం వాటిలుతుంది అదిభవిష్యత్తులో భారతదేశానికి ముప్పు తలపెట్టి అవకాశం ఉంది అని దాన్ని మోది ప్రభుత్వం పసిగట్టి మసులుకుంటే మంచిదని తెలిపారు.గోదావరి ఒడ్డున గ్యాస్ నిక్షేపాలను ఆదానికి కట్టబెట్టి పైప్ లైన్ల ద్వారా గుజరాత్ రాష్ట్రానికి తరలించకపోతున్నారు అని వారు ఆరోపించారు ఇప్పటికే పెరిగే ధరలని నియంత్రించలేని మోడీ గ్యాస్ ధరలు పెంచి ములిగేనకపై తాటికాయ పడ్డట్టుగా ప్రజలపై భారాలు మోపడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని అమెరికా,ఇజ్రాయిల్ ఉచ్చులో చిక్కుకోవద్దని భారతదేశ స్వరోభవత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పై ఉందని ఆ దిశగా పయనించాలని లేని యెడల యావత్ భారతదేశం ఉన్న 140 కోట్ల మంది జనాభా ముందు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దోషిగా నిలబడాల్సి వస్తుందని వారు తెలియజేశారు.ఎవరు ఏమనుకున్నా పర్వాలేదు అధికారం ఉంది మేము ఏమైనా చేస్తామని మోడీ ప్రభుత్వం ఆలోచన చేస్తే బిజెపి ఆటోవో అని దేశ ప్రజలు మొత్తం బిజెపి ప్రభుత్వంపై తిరగబడక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె విజయ ఆనంద్ గౌడ్,మండల ఏఐటీయూసీ కార్యదర్శి సయ్యద్ కాజా,అధ్యక్షులు ఎండి సలీం,మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు పాండు సదానంద గౌడ్,మహిళా మండల సమైక్య అధ్యక్షురాలు మునీశ్వరి,మౌనిక,కె వాణి,పుష్ప,శాలిని,శాంతమ్మ,ఎండి సాబీర్,ఇంద్ర,మణెమ్మ, జంగయ్య,కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనార్టీ లకు మొండిచెయ్యి

మొహమ్మద్ సలాం



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మైనార్టీ లకు ఒరిగింది ఏమి లేదని గత పాలకుల కైన తీవ్రమైన స్థితిలో మైనార్టీలకు హీనమైన స్థితిలో చూస్తున్నారని రంజాన్ కి అది చేస్తాం, ఇది చేస్తాం అని మసీదులకు స్మశానవాటికలకు ఇచ్చే రూపాయి కూడ ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారని సిపిఐ నేత, ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మొహమ్మద్ సలాం తీవ్రంగ విమర్శించారు. సోమవారం బాలాజీ నగర్ లో షేక్ సైదా అధ్యక్షతన ముఖ్యల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ మైనార్టీ కార్పొరేషన్, మైనార్టీ వెల్ఫేర్, వక్ఫ్ బోర్డు, మైనార్టీ రిజర్వేషన్లు కేవలం కాగితలకు బోర్డులకు పరిమితం అయిందని మైనార్టీలకు మాయ మాటలు చెప్పి దేశంలో వున్న పరిస్థితి ప్రజలు గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెల్పించారని బీజేపీ కైనా అన్యాయంగా ముస్లింల పట్ల కాంగ్రెస్ వ్యవహారిస్తుందని తెలిపారు . మైనార్టీలకు మాత్రం ఖాజూర్ తినిపిస్తే చాలని సంకలు ఎగిరేసుకుంటూ ఇదే చాలని మత సామ్రాస్యం ఐక్యత ఇరువైపు నుంచి అయితేనే అది కొనసాగుతుందని కేవలం ప్రచారం కోసం అయితే అది కొనసాగదని కార్పొరేషన్ ఎన్నికల్లో ముస్లిం మైనార్టీలు, ఎస్ సి, ఎస్ టి, బిసి లు తగు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని సలాం అన్నారు. ఈ సమావేశంలో షేక్ సైదా, ఎండీ రెహమాన్, మసూద్, డాక్టర్ ఖాసీం పాషా, షేక్ చానా,షేక్ కరీం, ఎండీ మజీద్, ఎస్ డి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్,ఐఏఎస్ రాంబాగ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ.




రాజేంద్రనగర్,మార్చి16(నేటి శుభోదయ):రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్,ఐఏఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,రాంబాగ్‌ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించి,విద్యార్థులను ప్రశ్నించి వారి అభ్యాస స్థాయిలను పరిశీలించారు.పాఠశాలలో బోధన విధానం,విద్యార్థుల అభ్యాస స్థాయిలపై ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.పాఠశాలలో ఎక్కడైనా లోపాలు ఉన్నట్లయితే వాటిని తక్షణమే సరిచేయాలని,అలాగే విద్యార్థుల అభ్యాస స్థాయిలను 15 రోజులలోపు మెరుగుపరచాలని ఆదేశించారు.పాఠశాలలో పరిశుభ్రత సరిగా నిర్వహించకపోవడం గమనించిన డైరెక్టర్,స్కావెంజర్‌ను వెంటనే తొలగించి పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు.అదనంగా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాల కోసం ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో ప్రతిపాదిత పాఠశాల స్థలాన్ని కూడా పరిశీలించారు.ఈ సందర్భనలో మండల విద్యాధికారి రాజేంద్రనగర్ కె.శంకర్ కూడా పాల్గొన్నారు.



# కౌన్సిలరే కార్మికుడైన వేళ

స్వయంగా పారపట్టి, సిమెంటుతో గుంతలు పూడ్చిన సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు

స్థానికుల నుంచి వెల్లువెత్తుతున్న అభినందనలు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు ముందుండాలని చెబుతుంటారు. ఆ మాటకు వన్నె తెచ్చారు 28వ డివిజన్ సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు. ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 28, 29వ వార్డులోని మారుతీ నగర్ నుంచి వెంకటసుధ నగర్ వరకు రహదారిలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల వల్ల ఏర్పడిన గుంతలతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన కౌన్సిలర్ దండి రంగారావు సిపిఐ నాయకులు, యువజన సభ్యులతో కలిసి స్వయంగా పార పట్టి సిమెంట్, కంకరతో గుంతలను పూడ్చి ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కలిగించారు.కౌన్సిలర్ స్వయంగా కార్మికుడిలా పని చేయడం చూసి స్థానికులు అభినందనలు తెలియజేశారు. అలాగే ఆయనతోపాటు సిపిఐ నాయకులు, యువజన సంఘం సభ్యులు చేసిన పనులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల పక్షాన కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని నిర్వచనాన్ని నిజం చేసింది. ఈ కార్యక్రమంలో 29వ డివిజన్ సిపిఐ సెక్రటరీ, ఏఐవైఎఫ్ అధ్యక్షుడు వెంపటి రాము, మిరియాల నరుణ్ తేజ్, యువజన సంఘం సభ్యులు రెబగొండ్ల గోపి, చింతల ఉదయ్, చింతల బన్నీ, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్యంలో భాగంగా 48వ డివిజన్ కు నూతన ట్రాక్టర్ ను కేటాయించిన ఖమ్మం కార్పొరేషన్

- నూతన ట్రాక్టర్ కు పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించిన కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు

ఖమ్మం, నేటి శుభోదయ ::: పారిశుద్ధ్యంలో భాగంగా 48వ డివిజన్ కు ఖమ్మం కార్పొరేషన్ రెండవ విడతలో నూతన ట్రాక్టర్ ను కేటాయించడం జరిగింది. ఈ నూతన ట్రాక్టర్ ను డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు స్థానిక వెంకటేశ్వర ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి తోట రామారావు ట్రాక్టర్ నడుపుతూ కార్మికులను ఉత్తేజపరిచారు. తదనంతరం డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ, రామారావు మాట్లాడుతూ 48 వ డివిజన్ పరిధి చాలా విస్తారంగా ఉందని పాత ట్రాక్టర్ తో రోజు రెండు ట్రిప్పుల పరిమితితో నడిచే క్రమంలో అనేక



ఇబ్బందులు పడుతూ చెత్తను నిర్మూలించుటలో ఇటు కార్మికులు, అటు డివిజన్ ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఒక నూతన ట్రాక్టర్ ను కేటాయించాలని అనేకసార్లు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా రెండో విడతలో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్, మేయర్, అసిస్టెంట్ కమిషనర్ చొరవతో ట్రాక్టర్ ను కేటాయించడం చాలా సంతోషంగా ఉన్నదని కొనియాడుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రోజువారి పారిశుధ్య సిబ్బంది కూడా మా డివిజన్లో చాలా తక్కువగా ఉందని దీనిపై కూడా ప్రత్యేక దృష్టి సారించి సహృదయంతో అవసరమైన సిబ్బందిని కేటాయించినట్లయితే ప్రభుత్వ లక్ష్యం ప్రజలకు చేరువవుతుందని ఈ వేదిక ద్వారా తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వంగాల వెంకట్, చేతి కృష్ణ, బాబా, కిషన్ నాయక్ , తోకల ప్రభాకర్, ఆర్టీసీ బాబు, లింగారెడ్డి డివిజన్ జవాన్, కార్మిక సిబ్బంది పాల్గొన్నారు.



## స్పెషల్ ఆఫీసర్లు విరివిగా క్షేత్రస్థాయి సందర్శనలు జరపాలి

### ఏప్రిల్ 01 నాటికి ఈ-ఆఫీసులుగా ప్రభుత్వ కార్యాలయాలు
### ఏప్రిల్ 02న జిల్లా వ్యాప్తంగా గ్రామ,వార్డు సభల నిర్వహణ
### అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశానిర్దేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 16 నేటి శుభోదయ :మండల ప్రత్యేక అధికారులు అందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయి సందర్శనలు జరపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించి,పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.వచ్చే రెండు మూడు వారాలు ఎంతో కీలకమైనవి,ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు.బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించే సమయంలో వారి ఆరోగ్యం,సామాజిక సమస్యలు,మానసికపరమైన ఒత్తిడి తదితర అంశాలను తెలుసుకునేందుకు వీలుగా రూపొందించిన ప్రశ్నావళి ఆధారంగా విద్యార్థినుల నుండి వివరాలు సేకరించాలని ఆదేశించారు.బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలని,విద్యార్థినులకు ఇంకనూ ఏమైనా సహాయ సహకారాలు,మద్దతు అవసరం ఉందా అన్నది గుర్తించాలన్నారు.వచ్చే ఏప్రిల్ 01 నాటికి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఈ-ఆఫీసులుగా మారాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు.పరిపాలనా పరమైన అనుమతులు,ఆర్థిక లావాదేవీలు అన్నీ ఆన్ లైన్ విధానంలోనే జరగాలని ఆదేశించారు.ఆన్లైన్ విధానంపై అవసరమైతే ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వాలని ఈడిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తీక్ కు సూచించారు.ఈ-ఆఫీసు ప్రక్రియకు ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ నోడల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తారని అన్నారు.కాగా ఏప్రిల్ 02న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు,మున్సిపల్ పట్టణాలలో వార్డు సభలు విధిగా నిర్వహించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.వేసవి దృష్ట్యా ఉదయం 8.00 గంటలకు సభలు ప్రారంభం అయ్యేలా చూడాలని,షామియానా తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పంట రుణమాఫీ,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం పంపిణీ,కొత్త రేషన్ కార్డుల జారీ,పెన్షన్ల మంజూరు,మహాలక్ష్మి పథకం అమలు తదితర వివరాలను గ్రామ,వార్డుల వారీగా సభలలో వెల్లడించాలని తెలిపారు.మండల ప్రత్యేక అధికారులు తమ మండలాల పరిధిలోని గ్రామ సభలను సందర్శించాలని కలెక్టర్ సూచించారు.ఇదిలాఉండగా,స్పెషల్ రివిజన్ ఇంటెన్సివ్ పూర్వ ప్రక్రియను వేగవంతం చేయాలని,వచ్చే సోమవారం నాటికి మ్యాపింగ్ 70 శాతం పూర్తి కావాలని అన్నారు.

### వలస కార్మికులకు హక్కులు,ప్రయోజనాలు వర్తింపజేయాలి కలెక్టర్

వలస కార్మికులకు హక్కులు,ప్రయోజనాలు వర్తించేలా సంబంధిత శాఖల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.కలెక్టర్ అధ్యక్షతన సోమవారం ఐ.డీ.ఓ.సీలోని కాన్ఫరెన్స్ హాల్ లో వలస కార్మికుల సంక్షేమంపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇటుక బట్టీలు,రైస్ మిల్లులు,తదితర చోట్ల పనిచేసే కార్మికులకు యాజమాన్యాలు తగిన సదుపాయాలు,కనీస వేతనాలు అమలు చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు.ఎవరైనా బాల కార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.వలస కార్మికుల కోసం ఉద్దేశించిన సంక్షేమ పథకాలు,కార్యక్రమాల గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టే అవకాశం ఉన్నందున,వారి వివరాల సేకరణ,రిజిస్ట్రేషన్ కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశాలలో సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,డీఆర్డీఓ సాయగౌడ్,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ యాదగిరి,బోధన్ ఏసీపీ శ్రీనివాస్,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఉత్తమ పారిశుద్ధ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### గ్రామ సర్పంచ్ బాసానీ బుచ్చిరెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 16:యాచారం మండల గన్ గల్ గ్రామపంచాయతీ సర్పంచ్ భాసానీ బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, తమ గ్రామాన్ని ఉత్తమ పారిశుద్ధ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ దేయమని స్పష్టం చేశారు. సోమవారం గన్ గల్ గ్రామంలో గ్రామపంచాయతీ సెక్రటరీ వార్డు సభ్యులతో కలిసి పారిశుద్ధ కార్యక్రమం చేపట్టారు. సాగర్ హైవేపై ఉన్నటువంటి మురికి కాలువను శుభ్రం చేసి చెత్తను తొలగించి మట్టి పోసి చదును చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను తీర్చడానికి ఇటీవలే మల్రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యే సహకారంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది అని వాటి నిర్మాణం పూర్తి అయితే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. గ్రామంలో ఉన్నటువంటి పందుల సమస్యను కూడా పందుల యజమానులకు గ్రామపంచాయతీ నుంచి నోటీసులు అందించారు. పందులను బహిరంగ ప్రదేశాల్లో తిరగకుండా జాగ్రత్త తీసుకోవాలని పందుల యాజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగింది వారం రోజుల్లోగా పందుల బెడద గ్రామస్తులకు ఉండదు పందుల పెంపకం దారులకు హెచ్చరించారు అని తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి సహాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో మరిన్ని నిధులు మన గ్రామానికి తీసుకొచ్చి ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా వంతు సహకారం



నా బాధ్యతగా నేను భావిస్తున్నాను తెలిపారు. గ్రామంలో నివసిస్తున్న ప్రజలు రోడ్లమీద చెత్తాచెదారం వేయకూడదని,చెత్తను మురికి కాలువలో వేయకుండా రెగ్యులర్ గా మీ ఇంటి ముందుకు వచ్చే,చెత్త బండిలో చెత్త వేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మన గ్రామాన్ని ఉత్తమ పారిశుద్ధ గ్రామంగా తీర్చిదిద్దాలంటే యువత సహకారం ఎంతైనా అవసరం ఉందని గ్రామ ప్రజల సహకారం కూడా ఎంత ముఖ్యమని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శోభారాణి , ఉప సర్పంచ్ మస్కు అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, వార్డ్ సభ్యులు పి సాయి కుమార్, చంచల మధుసూదన్ , కుంటి లావణ్య ప్రేమ్ కుమార్, గొట్టం పద్మ, పతంగి సుగుణమ్మ, బుర్రి నవనీత శ్రీకాంత్, కొంగర సాయి చరణ్, సీనియర్ నాయకులు మచ్చ లక్ష్మణ్, బుర్కి అశోక్, కొంటి నరేష్ కుమార్, పిఎస్ శ్రీకాంత్, పతంగి సురేష్, మన్యం రాజు, తదితరులు గ్రామాన్ని ఉత్తమ పారిశుద్ధ గ్రామంగా తీర్చిదిద్దడానికి ముందుకు వచ్చారని ఆయన అన్నారు.

## - బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

### - 28వ వార్డ్ సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు



ఖమ్మం రూరల్, నేటి శుభోదయ ::: ప్రసవం అనంతరం తల్లి ఆరోగ్యంతో పాటు శిశువు పెరుగుదలకు బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించడం చాలా అవసరం అని 28వ వార్డు సిపిఐ కౌన్సిలర్ దండి రంగారావు అన్నారు. సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ డివిజన్లో గల అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన ఆహారం తీసుకుంటే తల్లి త్వరగా కోలుకోవడంతో పాటు శిశువుకు అవసరమైన పోషకాలు పాల ద్వారా అందుతాయి అన్నారు.బాలింతలు ప్రతిరోజూ పాలు, గుడ్లు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు వంటి పోషకాలు అధికంగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అలాగే ముఖ్యంగా ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల రక్తహీనత తగ్గి శరీరానికి బలం పెరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లులకు పోషకాహారం అందించడంతోపాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, బాలింతలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి
### సమయపాలన పాటించాలని అధికారులకు ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 16 నేటి శుభోదయ :ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.సబ్ కలెక్టర్లు



వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియ,ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్,డీఆర్డీఓ సాయగౌడ్,ఆర్డీఓ రాజేంద్ర కుమార్,బోధన్ ఏ.సీ.పీ శ్రీనివాస్ లతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.80 వినతులు అందగా,వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు.ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని సూచించారు.ఇదిలాఉండగాప్రజావాణి కార్యక్రమానికి పలువురు అధికారులు కొంత ఆలస్యంగా హాజరు కావడాన్ని గమనించిన కలెక్టర్,ప్రతి ఒక్కరు విధిగా సమయ పాలన పాటించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం అయ్యే నిర్ణీత సమయం ఉదయం 10.30 గంటల వరకు అధికారులు అందరూ హాజరు అయి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో భాగంగా అమరవీరుల స్థూపం వద్ద బీఆర్ఎస్ నిరసన



రాజేంద్రనగర్,మార్చి16(నేటి శుభోదయ):రైతులకు వెన్నుపోట్లు..రాహుల్ గాంధీకి వెయ్యి కోట్లు..అంటూ గన్ పార్క్,అమరవీరుల స్థూపం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి హరీష్ రావు,సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు సురభి వాణి,నవీన్ రెడ్డి పాల్గొని నిరసన తెలిపారు.

## 28,29 డివిజన్ ప్రజలకు మరియు,ప్రయాణికులకు అండగా నిలిచిన సిపిఐ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎదులాపురం మున్సిపాలిటీ 29,28డివిజన్లో మారుతీ నగర్ బోర్డు నుండి వెంకటసుధ నగర్ బోర్డు వరకు మిషన్ భగీరథ పైప్ లైన్ల వాళ్ళ ఏర్పడిన గుంతలు ప్రజలు ఈ గుంతల్లోకి వాహనాలు టైర్లు దిగి గుల్ల అవుతున్నాయి. స్కూల్ బస్సులు కార్లు ఆటోలు ద్విచక్ర వాహనాలు ఈ గుంతల వల్ల వాహనాల రిమ్ములు బెండ్ అయిపోతున్న దారుణ స్థితిలో ఉన్నాయి,28, 29, డివిజన్ ప్రజలు 28వ డివిజన్ కౌన్సిలర్ దండి రంగారావు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి, తన సొంత ఖర్చులతో ఈరోజు ఏకంగా గుంతలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో దండి రంగారావు కృషితో పూడ్చడం జరిగింది. స్వయంగా రంగారావు పారా పట్టి గుంతలను సిమెంట్ కంకర్ పోసి పూడిచారు. సిపిఐ నాయకులు వెంపటి రాము,యువజన సంఘం నాయకులు మిరియాల నరుణ్ తేజ్,రెబ్బగొండ్ల గోపి చింతల ఉదయ్, చింతల బన్నీ, సైదులు,సైతం తమ సహకారాన్ని అందించారు. ఇందుకు 28,29 డివిజన్ ప్రజలు 28వ డివిజన్ కౌన్సిలర్ దండి రంగారావు కి యువజన సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎల్లమ్మ తండా గ్రామం అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో 25 లక్షలు మంజూరు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
### ముంచాల మండలం మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 16:మంచాలమండలం ఎల్లమ్మతండా గ్రామంలో మాజీ ఎంపీపీ తెలంగాణరాష్ట్రకాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి గుండెమోని జయమ్మ మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ఇబ్రహీంపట్నంఎమ్మెల్యేమల్ రెడ్డిరంగారెడ్డి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధిచేయాలి అని దృఢ సంకల్పంతో ప్రతి గ్రామాన్ని ఒక ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తూపనులు ప్రారంభిస్తున్న గొప్ప డైనమిక్ అభివృద్ధి ప్రదాత ప్రియతమా ఇబ్రహీంపట్నంఎమ్మెల్యేమల్ రెడ్డిరంగారెడ్డి అన్నారు. నియోజకవర్గంలో ఏ గ్రామం నుండి పార్టీలకు అతీతంగా ఏ నాయకులు ప్రజలు తనదగ్గరకు వెళ్లిన మీకు మీ సమస్య ఏమిటి అనిఆప్యాయంగా పలకరిస్తూ వాళ్ల సమస్యలు తెలుసుకొని వెంటనే అధికారులతో మాట్లాడి. సమస్యలు పరిష్కరిస్తున్న గొప్పఎమ్మెల్యే మల్ రంగారెడ్డి అన్నారు,ఎల్లమ్మ తండ గ్రామానికి అడగగానే గ్రామంలోని మౌలిక వసతులసదుపాయం అభివృద్ధి కోసం అండర్ డ్రైనేజీ సిసి రోడ్ల కో సం 25 లక్షలు మంజూరు చేసిన ప్రియతమ ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఎమ్మెల్యే సహకారంతో ఎల్లమ్మతండా గ్రామాన్నిపూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాంఅని అన్నారు.

## గ్యాస్ కష్టాలు

### -కొందరు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు.



### -ఇక కట్టెల పొయ్యి ఆధారం.

ఏన్కూర్, (ఎమ్మెస్ గోపాల్ రావు నేటి శుభోదయ ప్రతినిధి)::: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా ఏన్కూరు మండల వ్యాప్తంగా గ్యాస్, చమురు పై ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతుంది. కొందరు ఏజెన్సీలు కావాలనే కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ బుక్ చేసినప్పటికీ, ఓ టి పి కూడా రావటం లేదని దీంతో ఏం చేయాలో అర్థం కాని అయోమయ పరిస్థితి నెలకొంది. మరి కొందరికి గ్యాస్ డెలివరీ కావడం లేదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కృత్రిమ కొరతను సృష్టిస్తూ అధిక ధరలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రజలనుంచి వినిపిస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ల కొరత ఉండటంతో కట్టెల పై నే ఆధారం పడాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ కొరత లేదని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితులు కనిపించడం లేదు. కొందరు దొంగ చాటుగా 1200 నుంచి 1600 వరకు గ్యాస్ సిలిండర్లను అమ్ముతున్నట్లు ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతుంది. కొందరు తెలిసిన వాళ్లకు ఇంటి వద్దకే రాత్రి వేళలో గ్యాస్ సిలిండర్లను సప్లై



చేస్తున్నారు అనే ఆరోపణలు ప్రజలనుంచి వినిపిస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ అయిపోతే కుడితి లో పడ్డ ఎలుక లాగా తయారయ్యిందని మహిళలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 500 రూపాయల గ్యాస్ సబ్సిడీ చాలామందికి రావడం లేదని అంటున్నారు. గ్యాస్ కొరతతో పలువురు మహిళలు కట్టెల పొయ్యి నే గుర్తు చేసుకుంటున్నారు. కొందరైతే గ్యాస్ సిలిండర్ల కొరత దృష్ట్యా ప్రత్యామ్నాయం మార్గాలను అన్వేషిస్తున్నారు. -గ్యాస్ వినియోగం గణనీయంగా పెరిగింది గ్యాస్ వినియోగం గణనీయంగా పెరిగినట్టు తెలుస్తుంది. దీంతో గ్యాస్ ను అవసరానికి తగ్గట్టుగా పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. బ్లాక్ మార్కెట్లో కాకుండా గ్యాస్ ఏజెన్సీ దగ్గర మాత్రమే గ్యాస్ సిలిండర్ను తీసుకోవాలని సూచిస్తున్నారు. కొందరు స్నానానికి నీళ్ల వేడి చేయడంతో త్వరగా అయిపోవడం ఖాయం . గ్యాస్ కొరతను దృష్టిలో పెట్టుకొని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గ్యాస్ కొరతకు ప్రభుత్వం త్వరగా పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఏది ఏమైనాప్పటి కీ ఏన్కూరు మండల వ్యాప్తంగా గ్యాస్ కొరత పైనే ఆందోళన వ్యక్తం అవుతుంది.

## తూంపల్లి యువకుల ఖత్తర్ బృందం సేవలు ప్రశంసనీయం



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ)మార్చి16.:బతుకు తెరువు కోసం ఖత్తర్ దేశానికి వెళ్లిన తూంపల్లి గ్రామనికి చెందిన యువకులు అక్కడ ఒక బృందంగా ఏర్పడి తమ గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నరు. గ్రామంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలను గుర్తించి వారు తమ వంతు సహాయన్ని అందిస్తూ మానవతను చాటుతున్నరు. ఇటీవల పెళ్లి చేసుకున్న మంజుల అనే యువతికి తల్లిదండ్రులు లేకపోవడంతో ఆమె పరిస్థితిని గమనించిన ఖత్తర్ బృందం 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందించింది. అలాగే నిరుపేద కుటుంబనికి చెందిన నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతున్నరని తెలుసుకొని ఆయన వైద్య ఖర్చుల కోసం 45,000 రూపాయల సహాయం చేశారు. అదేవిధంగా రమేష్ అనే యువకుడు అకాల మరణం చెందడంతో ఆయన కుమార్తె పేరుపై 13,000 రూపాయల డిపాజిట్ చేశారు. అలాగే గ్రామంలో కొద్ది రోజుల కిందట రజినీస్ అనే వ్యక్తి చెట్టు మీద నుంచి పడి మరణించడంతో ఆ కుటుంబనికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ విధంగా గ్రామంలో ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న కుటుంబలకు ఖత్తర్ బృందం అండగా నిలుస్తూ సహాయం చేయడం పట్ల తూంపల్లి గ్రామ ప్రజలు ఆ బృందంలోని సభ్యులను అభినందిస్తూ ప్రశంసలు కురిపిస్తున్నరు. సహాయం అందిస్తున్న ఖత్తర్ బృందం సభ్యుల్లో కాసుల పెద్ద లింగం, జింక శేఖర్, కాసుల రాజన్న, బైకన్ మురళి, రావుట్ల రవీందర్, గుర్రపు సాయన్న, కేతావత్ రాజేష్ తదితరులు ఉన్నారు.

## శ్రీరామనవమి ఏర్పాట్లకు స్థల పరిశీలిస్తున్న చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్.



సదాశివపేట మార్చ్ 16 నేటి శుభోదయ ప్రతినిధి :పట్టణంలో శ్రీరామనవమికి విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్పర్సన్ అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్పర్సన్ రేణుక చిరు మాట్లాడుతూ ప్రతి శ్రీరామనవమికి డిజైన్ విద్యుత్ కాంతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దానిలో భాగంగా శ్రీరామ మందిరం ,గాంధీ చౌక్, శాస్త్రి రోడ్డు, బస్టాండ్, సుభాష్ రోడ్డు విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలన నిర్వహించామన్నారు.ఏప్రిల్ 2న జరగబోయే శ్రీ రామనవమి మరియు హనుమాన్ జయంతి వేడుకల సంధర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్డు,పట్టణ పుర విధులలో మరియు శాస్త్రి రోడ్డులో జగ్గారెడ్డి గారి సహకారంతో వీధి లైట్లు, సీరియల్ లైట్లు మరియు లైటింగ్ కమాన్లు ఏర్పాటు చేసే ప్రాంతాలను పలిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, కాంగ్రెస్ నాయకులు శరత్ చంద్ర,గారెల తుల్జారాం, భరత్, లోపలికోట హనుమాన్ మందిరం ఆలయ కమిటీ నాగారం శ్రీనివాస్, లోపలి కోట పద్మశాలి అధ్యక్షుడు మునిపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణిలో ఇఫ్తార్ విందు



ఖమ్మం, నేటి శుభోదయ :: రంజాన్ మాసం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఇఫ్తార్ విందును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలో గల ముస్లిం ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయ సోదరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ముస్లిం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ వారికి ఇఫ్తార్ ను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ మిత్రులు పరస్పరం ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అకాడమిక్



ఇంచార్జి ఎండి ముస్తఫా మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ఉపవాసం చేయడం ద్వారా మానవుల జీవితంలో ఆహార పదార్థాలకు ఆకలికి దప్పికకు ఉన్న ప్రాధాన్యతను తెలుసుకోవడం తద్వారా ధనవంతులైన వారు పేదవారికి రంజాన్ తోఫా రూపంలో సహాయం చేయడం కోసం ఈ పండుగను ఆచరిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్ పోర్ట్ ఇన్చార్జ్ సందీప్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నందిపేట పీ.హెచ్.సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### సీనియర్ అసిస్టెంట్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 16 నేటి శుభోదయ :ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ,ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.నందిపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిసెప్షన్ సెంటర్,ఇన్ పేషంట్,జనరల్ వార్డులు,ఫార్మసీ,ల్యాబ్ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు,సిబ్బంది గురించి ఆరా తీసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు.సీనియర్ అసిస్టెంట్ గణేష్ హాజరు పట్టికలో సంతకాలు చేయకపోవడం గమనించిన కలెక్టర్ ఆయన గురించి వాకబు చేశారు.గత మూడు రోజులుగా పీ హెచ్ సీ కి రాలేదని తెలియడంతో,సీనియర్ అసిస్టెంట్ గణేష్ కు షోకాజ్ నోటీసు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.కాగా ప్రతి రోజు ఎంత మంది పేషంట్లు వస్తున్నారు,స్థానికంగానే కాన్పులు చేస్తున్నారా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.సాధ్యమైనంత వరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని సూచించారు.గర్భిణీలకు అందిస్తున్న వైద్య సేవలు,ఔషధాల వివరాలను పరిశీలించి కీలక సూచనలు చేశారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా అంకిత భావంతో పని చేయాలని హితవు పలికారు.

# త్రాగునీరు సౌకర్యం కల్పించిన సర్పంచ్.

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటిశుబోదయ) మార్చి 16.:సిరికొండ మండలం జంగిలోడి తండా పరిధిలోని రాంచంద్ర పల్లి ప్రాథమిక పాఠశాలలో పది రోజుల కిందట స్కూల్ సందర్శించినప్పుడు అక్కడ తాగునీటి సమస్య ఉందని పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగ విషయం తెలుసుకొని సోమవారం బోర్ మోటర్ బిగించిన సర్పంచ్ భూక్య గంగాధర్ వారితో పాటు ఉపసర్పంచ్ మలవత్ కౌసల్య స్థానిక తండా గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సర్పంచ్ గంగాధర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# గోల్డ్ మెడల్స్ సాధించిన నందిగారి సహస్ర కి అపర్ణ శివరాజ్ పాటిల్ సన్మానిచ్చి అభినందనలు తెలిపారు



సదాశివపేట మార్చు 16 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేటలోని శ్రీ వీరశైవసమాజం సిద్దాపూర్ కాలనీ శ్రీ కృష్ణ నగర్ కాలనీ వారి అధ్యక్షులు నందిగారి సంతోష్ కుమార్ కుమార్తె కుమారి నందిగారి సహస్ర కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కేలో ఇండియా అస్మిత ఉష్ ఉమెన్స్ స్టేట్ లీగ్ 2025-26 కార్యక్రమం గోల్డ్ మెడల్ సాధించింది ఈ కార్యక్రమం బైంసా నిర్మల్ జిల్లాలో జరిగింది.గోల్డ్ మెడల్స్ సాధించిన నందిగారి సహస్ర కి వారికి ప్రోత్సహించినటువంటి వాళ్ళ తల్లిదండ్రులకి మరియు కోచర్స్ కి అపర్ణ శివరాజ్ పాటిల్ సన్మానిచ్చి అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమం లోగ్రాండ్ మాస్టర్ సాజిద్, ముజీబ్ టెక్నికల్ అడ్వైజర్ మహమూద్, మహమ్మద్ షఫీ, శ్రీనివాస్ చిన్న మాస్టర్ వీరశైవ సమాజం జిల్లా సలహాదారు అమ్మిశెట్టి జయప్రకాష్, వీర మహేందర్ అడ్వకేట్ జిల్లా ఉపాధ్యక్షులు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు సిహెచ్ సత్యనారాయణ, భాస్కర్,మోహన్,సదాశివపేట పుర ప్రముఖులు పాల్గొన్నారు

# డాక్టర్ కవిత రెడ్డి ని సన్మానించిన డిసిసి అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 16 నేటి శుబోదయ :సోమవారం కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కవిత రెడ్డిని సన్మానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్రనాయకులు జగడం సుమన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులకు తక్షణ చర్యలు తీసుకోవాలి

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పాండు**

ప్రజావాణి అర్జీలు 57 .సంగారెడ్డి, మార్చి 16 నేటి శుభోదయ ప్రతినిధి :ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అదనపు కలెక్టర్ పాండు అన్నారు .సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. భూమి సమస్యలు, పింఛన్లు, సంక్షేమ పథకాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ ... ప్రజల నుండి ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే అర్జీలు , పిర్యాదులు ,వినతులను ఆలస్యం చేయకుండా త్వరితగతినపరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. అందిన ప్రతి వినతిని నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని వాటికి తక్షణమే పరిష్కారం చూపాలని అధికారుల కు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు , ప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి బీజేపీ వినతి

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం**



(నేటి శుబోదయ)మార్చి 15.:సిరికొండ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ నాయకులు మండల రెవెన్యూ అధికారిని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని వారు విమర్శించారు. రైతులకు రైతు భరోసా, యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్లు సమయానికి అందడం లేదని తెలిపారు. మండలంలో అర్హులైన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. పేదలకు గృహ నిర్మాణ పథకం అమలు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. భూభారతి సదస్సుల్లో ఇచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కోరారు. మండలంలో పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయలు, వీధి దీపాల సమస్యలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.సమస్యలపై మండల తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఇందులో జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ మండల అధ్యక్షుడు గుర్రపు సంజీవ్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి రంజిత్ రెడ్డి, మండల కార్యదర్శి జింక రాజేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బందేల ధర్మపురి, మారుతి, అజయ్, నవీన్, తుంపల్లి రాజు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ..

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.**

**సమస్యల పరిష్కారానికి సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ ఆదేశాలు.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



సంగారెడ్డి జిల్లా మార్చ్ 16 నేటి శుభోదయప్రతినిధి: ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



# తెలంగాణ ప్రభుత్వము 2026 బడ్జెట్లో ఎరుకల సామాజిక అభివృద్ధి కొరకు 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలి

**తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల పురం గోపాల్.**



సదాశివపేట మార్చి 16 నేటి శుభోదయ ప్రతినిధి :తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చి రెండు సంవత్సరములు పూర్తిఅయినను గాని ఈ రాష్ట్రంలో ఎరుకల సామాజిక వర్గమునకు ఎటువంటి న్యాయము జరగలేదు. ఎటువంటి అభివృద్ధి ఫలాలకు నోచుకోలేదు. ఎటువంటి ఆర్థికపరమైన రాజకీయపరమైన ఫలితాలు లబ్ధి పొందలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేవెళ్ల గిరిజన మహాసభ డిక్లరేషన్లు లోఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి 500 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేస్తానని మరియు ఎరుకల సామాజిక వర్గానికి రాజకీయపరంగా నామినేటెడ్ పోస్టులు ఇస్తానని చేవెళ్ల గిరిజన మహాసభలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన వెంటనే నెరవేరుస్తాననిహామీ ఇవ్వడం జరిగినది కానీ ఇందిరమ్మ రాజ్యం వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినను ఎరుకల సామాజిక వర్గమునకు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదుహామీలను సంబంధిత మంత్రులతో ఎన్నిసార్లు విన్న వించిననుఫలితం లేకుండా పోయినది. ముఖ్యమంత్రి గిరిజనులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోయినారు. మరియు హైదరాబాద్ నిజాంపేట యందు ఎరుకల ఆత్మగౌరభవనం నిర్మాణం కొరకై మూడున్నర కోట్ల రూపాయలతో భవన నిర్మాణము కొరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రతిపాదనలు పంపించియున్నాము. నిధులు మంజూరు చేయలేదుతెలంగాణ రాష్ట్రంలో ఎరుకల యువతి యువకులఅభివృద్ధి కొరకు ప్రభుత్వము ఎరుకల ఎన్వవర్మెంట్ స్కీములు ప్రవేశపెట్టినది ఈ యొక్క స్కీముకు నిధులు మంజూరు చేయమని ప్రభుత్వాన్ని ఎన్నిసార్లు విన్నవించినను ఫలితం లేకుండా పోయినది. రాష్ట్రంలోని ఎస్టీ కార్పొరేషన్ ద్వారా వివిధ స్కీముల కొరకై ఎంపికైన అభ్యర్థులు చాలామంది ఉన్నారు వీరికి సంబంధిత ప్రభుత్వ కార్యాలయం నుండి నియామక పత్రములు ఇచ్చియున్నారు కానీ ఇప్పటివరకు ప్రభుత్వము నుండి కానీ బ్యాంకు ద్వారా గాని ఎటువంటి రుణములు ఇవ్వలేదు సంబంధిత యూనిట్లు గ్రౌండ్ చేయలేదు ఈ విషయముపై సంబంధిత అధికారులకు ప్రభుత్వమునకు ఎన్నిసార్లు విన్నవించును ఫలితం లేకుండా పోయింది. యాదాద్రి భువనగిరి జిల్లా పి లాయిపల్లి గ్రామంలో ఎరుకల సామాజిక వర్గమునకు ఏకైక దేవాలయం ఎరుకల నాంచారమ్మ దేవాలయం కలదు. ఈ యొక్క దేవాలయము జాతర ప్రభుత్వం అధికారికంగా 5 లక్షల రూపాయలతో జాతర జరిపించుచున్నది గత సంవత్సరము జాతరను మా ఎరుకల సామాజిక వర్గము చెందిన పెద్దలము ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు జరిపియున్నాం కానీ ఇప్పటివరకు గత సంవత్సరము ఇవ్వాల్సిన 5 లక్షల రూపాయల నిధులు ఇప్పటివరకు ప్రభుత్వముమంజూరు చేయలేదు ఈ విషయంపై కూడా సంబంధిత కార్యాలయంలో చాలాసార్లు విన్నవించును అధికారులు స్పందించడం లేదు. ఈ ఇందిరమ్మ రాజ్యంలో ఈ బడ్జెట్ సమావేశములలో ఎరుకల సామాజిక వర్గమునకు ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎరుకల కులమునకు సంబంధించిన నాయకుడిని చైర్మన్నియమించి మరియు ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారికి నామినేటెడ్ పోస్టులు అవకాశం కల్పించి ఈ బడ్జెట్ సమావేశంలో 1000కోట్ల రూపాయలు విడుదల చేసి చేవెళ్ల గిరిజన మహాసభలో ఇచ్చినముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేయుచున్నాము

# ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి

**వీబి రామ్ జీ కొత్త చట్టాన్ని రద్దు చేయాలి**

**కూలీల ఫొటో క్యాప్చర్ ను తీసెయ్యాలి**

**10 వారాల పెండింగ్ పేమెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి**

**టెంట్, నీళ్లు,మెడికల్ కిట్ కనీస సౌకర్యాలు కల్పించాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**

**సదాశివపేట్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద భారీ ధర్నా**

**అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన**

**సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం ఎంపీడీవో హామీ**

**ఉగాదిలోగా బకాయి పేమెంట్ ఇవ్వకపోతే 25న జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించే వరకు పోరాడుదాం**

**మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్**





సదాశివపేట మార్చి 16 నేటి శుభోదయ ప్రతినిధి : కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కూలీల పొట్టగొట్టే విబి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతులను కొనసాగించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి చుక్కా రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సదాశివపేటలో ఉపాధి కూలీలతో కలిసి భారీ ధర్నా ఎంపీడీవో కార్యాలయం దగ్గర నిర్వహించడం జరిగింది . ధర్నాకు ముందు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి భారీ ప్రదర్శన ఎంపీడీవో కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్కా రాములు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేకమైన విధానాలను మోడీ తీసుకువస్తూ ప్రజలపై భారాలు వేస్తున్నారని విమర్శించారు పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీలు జీతాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు రికార్డితే గాని దొక్కాడని పేద ప్రజల ఉపాధిని దెబ్బతీసే ఉపాధి హామీ పథకాన్ని తీసేయడం కోసమే నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నాడని అన్నారు. దీనికి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి ఏమి కొత్త చట్టం ద్వారా కేంద్రము 90% నిధుల నుంచి 60 శాతం నిధులకు తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం మీద భారం వేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాదానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఉపాధి 200 రోజులకు పనిని పెంచాలని డిమాండ్ చేశారు. రోజు కూలి కనీసం 600 కూడా రావటం లేదని అన్నారు. పెండింగ్లో ఉన్న పది వారాల పేమెంట్స్ వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూలీలకు కనీసం మెడికల్ కిట్టు,,పనిముట్లు, నీళ్లు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పాత చట్టంలో హక్కులు ఉంటే వాటన్నిటిని తొలగించే విధంగా నరేంద్ర మోడీ కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని యధావిదంగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం పైన ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు ఉపాధి సమస్యలు పరిష్కారం కోసం 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 25న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు రెండు మూడు నెలలైనా కూలీలకు వేతనం లేక తీర ఇబ్బందులు పడుతున్నారు ఏ విధంగా బతుకు తారని ప్రశ్నించారు తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఉపాధి కూలీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని సిపిఎం మండల కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి హెచ్చరించారు సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు ఉపాధి కూలీల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎంపీడీవో లక్ష్మి గారు హామీని ఇవ్వడం జరిగింది ఎంపీడీవో పరిధిలో ఉన్న మంచినీళ్ల మెడికల్ గేట్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు దళిత అంశాలు పరిష్కారం చేస్తామని అన్నారు మిగతా అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాము అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రమేష్ గౌడ్ యాదవ రెడ్డి భూషణం ఏషోబు ఖయ్యూం సుశీల ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ప్రముఖ కవి సిధారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం-2025 మన తెలంగాణకు చెందిన ప్రముఖ కవి, రచయిత నందిని సిధారెడ్డికి లభించడం పట్ల బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిధారెడ్డికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కరోనా మహమ్మారి మానవాళిని వణికించిన సందర్భాన్ని సిధారెడ్డి తన దీర్ఘ కవిత "అనిమేష"ద్వారా వివరించిన తీరును అభినందిస్తూ కేంద్ర ప్రభుత్వం సాహిత్య పురస్కారాన్ని ప్రకటించిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.తెలంగాణ మట్టివాసన తెలిసిన సిధారెడ్డి మనమందరం గర్వించదగ్గ గొప్ప కవి, రచయిత అని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు.మంజీరా రచయితల సంఘం ఏర్పాటు చేసి ఇతర సాహితీవేత్తలతో కలిసి తమ రచనలు, కవిత్వం ద్వారా ప్రజలలో చైతన్యాన్ని పాదుగొల్పారన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన జరిగిన మహోద్యమంలో సిధారెడ్డి అగ్రభాగాన నిలిచారని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం సిధారెడ్డిని వరించడం ఆనందదాయకమని, ఇదేవిధంగా ఆయన మరెన్నో అవార్డులు అందుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గన్‌పార్క్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సదాశివపేట మార్చి 16 నేటి శుభోదయ ప్రతినిధి: బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.రామ రావుతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని, బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శించారు.

## "రైతులకు వెన్నుపోటు రాహుల్‌కు ₹1000 కోట్లు",

**"రాహుల్ బంధు కాదు రైతు బంధు కావాలి",**

**"పెన్షన్లు పెంచే మాట మరిచారు పేదవాళ్ల నడ్డి విరిచారు",**

**"మహాలక్ష్మి పథకం మాట మరిచారు మహిళలను నట్టేట ముంచారు"**

**అంటూ నినాదాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు.**

**కేశవరంలో ఘనంగా మల్లన్న కళ్యాణం**





మూడు చింతలపల్లి, మార్చి 16 :మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కేశవరం గ్రామంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ నివాసంలో మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు మల్లన్న స్వామి కృపతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేశ్, మాజీ జడ్పీటీసీ సాయిపేట్ శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేశవరంలో ఘనంగా మల్లన్న కళ్యాణం



మూడు చింతలపల్లి, మార్చి 16:మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని కేశవరం గ్రామంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ నివాసంలో మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మల్లన్న స్వామిని దర్శించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించి నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సాంప్రదాయ విలువలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, నాయకులు మల్లన్న స్వామి కృపతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కళ్యాణోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేశ్, మాజీ జడ్పీటీసీ సాయిపేట్ శ్రీనివాస్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిడి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కబరస్తాన్, ఈద్గాల వద్ద అసాంఘిక కార్యకాలపాల పై చర్యలు తీసుకోండి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతం లో ఉన్న ఈద్గా, ఖబరస్థాన్ స్థలం ఆక్రమణలతో పాట అసాంఘిక కార్యకలాపాల కట్టడి నివారణ చర్యలు గూర్చి రాజ్యాంగ పరిరక్షణ వేదిక సారధి నగర్ శాఖ ద్వారా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం సమర్పించారు. ఖమ్మం నగరంలో త్రీ టౌన్ ప్రాంతం గాంధీ చౌక్ దగ్గర గల ఈద్గానందు రంజాన్, బక్రీద్ పండుగ సందర్భంగా ఖమ్మం పట్టణం, రూరల్, ముదిగొండ మండలంలోని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో పండగ నమాజులు చదివే ఈద్గా పక్కన ఉన్న ఖాభారస్తాన్ అసాంఘిక కార్యకలాపాల నిలయంగా మారి సరి అయిన రక్షణ లేక పవిత్రంగా చూడాల్సిన స్థలం పవిత్రతకు భంగం కలిగేలా వుందని తెలిపారు. అంతే కాకుండా ఈద్గా , కబరస్తన్ కు చెందిన స్థలాన్ని కొంతమంది కబ్జా చేయడం జరిగిందని కలెక్టర్ కి సమర్పించిన వినతి పత్రంలో తెలిపారు. అలాగే ఈద్గా పై ప్రత్యేక దృష్టితో చుట్టూ ప్రహరీ నిర్మాణం గురించి లైటింగ్ ఏర్పాటు చేసినట్లయితే ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉంటాయని సారధి నగర్, గాంధీ చౌక్ ప్రాంతాల్లో సంతకాల సేకరణ చేసి కలెక్టర్ కు సమర్పించడం జరిగింది అని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సారధి నగర్ శాఖ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్, కార్యదర్శి షేక్ గౌస్ లు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అబ్దుల్ ఖదీర్, మాసిన్ యాకోబు తదితరులు ఉన్నారు.

### ఎంజీఎం రోడ్ లో ప్రిస్క్రిప్షన్ లేకుండా..

# హెచ్ వన్ ఔషధాల విక్రయం

**- గుర్తించిన నార్కోటిక్ పోలీసులు**



వరంగల్ ప్రతినిధి : మార్చి 16 నేటి శుభోదయ:వరంగల్ ఎంజీఎం రోడ్ లోని సిరి మెడికల్ షాప్ లో.. డిస్క్రిప్షన్ లేకుండా ఇలాంటివి విక్రయాలు.. చేస్తున్నారని.. సమాచారాన్ని.. ఔషధ నియంత్రణ అధికారులకు తెలియడంతో.. డ్రగ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్ శ్రవణ్ కుమార్.. సదరు మెడికల్ షాపులో తనిఖీ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. హనుమకొండ జిల్లాలోని ఓ ప్రాంతంలో యువకులు.. మత్తు కలిగించే ఔషధాలను.. కొనుగోలు చేస్తూ.. మత్తు బానిస అవుతున్న విషయాన్ని గుర్తించిన.. నార్కోటిక్ పోలీసులు.. యువకులను పట్టుకొని.. ఈ ఈ ఔషధాలను. ఏ క్కడ విక్రయిస్తున్న విషయాన్ని గుర్తించారు.మత్తు కలిగించే (హెచ్ వన్)ఎ1 ఔషధలను డిస్క్రిప్షన్ లేకుండా ఎవరు విక్రయించిన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. మెడికల్ షాపుల నిర్వాహకులు.నియా నిబంధన పాటించాలని.సూచించారు.

# అర్జీల ను సత్వరమే పరిష్కరించాలి

**పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య**



మంథని/పెద్దపల్లి, మార్చి-16 నేటి శుభోదయ:అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య అన్నారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తో పాటు పాలనాధికారి బి. ప్రకాష్ కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ పట్టణం చెందిన గెల్లు కేతమ్మ వృధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజన్ అధికారి గంగయ్య తెలిపారు. అంతర్గం గ్రామానికి చెందిన కొంకటి స్వరూప గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల యూనిఫాం కుట్టించే టెండర్ ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా విద్యా శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని తెలిపారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన తాండ్ర సుమన్ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఎలాంటి పన్ను లు చెల్లించకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న బృంద ఫంక్షన్ హాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారి గంగయ్య తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌ల పేర్లు ఉండేలా చూడాలి కందుకూరు ఎంపిఓ కు వినతి



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి16:) :కందుకూరు మండలంలోని గ్రామ పంచాయతీల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ఏర్పాటు చేసే శిలాఫలకాలపై ఉపసర్పంచ్‌ల పేర్లు కూడా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కందుకూరు మండలం ఉపసర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు ఈరోజు కందుకూరు ఎంపిఓ గీతా మేడంకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫోరం నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ఉపసర్పంచ్‌ల పాత్ర కూడా ముఖ్యమని,అందువల్ల అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసే శిలాఫలకాలపై వారి పేర్లు కూడా పొందుపరచాలని కోరారు. ఈ వినతిపత్రాన్ని కందుకూరు మండలం ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి నరేష్,గౌరవ అధ్యక్షుడు మట్ట శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులు ఉమ్మడి జంగయ్య,తేజా నాయక్,జనరల్ సెక్రెటరీలు టి.కృష్ణ,డి.శివశంకర్,జాయింట్ సెక్రెటరీలు డి.నవీన్,లావణ్య ప్రవీణ్ కలిసి ఎంపిఓ గీతా మేడంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.రాములు,ఎస్.సంధ్య,ఎం.రవి నాయక్, ఎం.శ్రీధర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడం పట్ల హర్షం

**. మంథని లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, విద్యార్థి నాయకుడు డిగంబర్**

మంథని, మార్చి-16 నేటి శుభోదయ:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కొరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించేందుకు కాంగ్రెస్ పార్టీ కమిటీ వేసేందుకు ముందుకు వచ్చిందనంకు హర్షనీయమని, ఉద్యమకారులను గుర్తించి అందరికీ 250 గజాల ఇంటి స్థలం, రూ. 25,000 వేల రూపాయల పెన్షన్, హెల్త్ కార్డ్స్, ఉద్యమకారుడి ఐడి కార్డు ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి, తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో వారు సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రాష్ట్ర ఐటీ అండ్ ఇండస్ట్రీస్ మంత్రి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు వారికి పెన్షన్ ఇస్తామని పెట్టడం జరిగిందని, దీన్ని స్వాగతిస్తూ మరి కమిటీ కూడా ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారందరినీ గుర్తించాలని కోరుతున్నామని, కేవలం జైలుకు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదైన వాళ్ళనే కాకుండా పోరాటం చేసిన విద్యార్థి నాయకులను మరియు ఉద్యమకారులను అందరినీ కూడా పరిగణలోకి కమిటీ తీసుకోవాలని వారందరికీ కూడా ఉద్యమ ఫలాలు అందించాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. కమిటీ వేయడానికి ముందుకు వచ్చిన రాష్ట్ర ఐటి, ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు పొన్నం ప్రభాకర్ కు అద్దంకి దయాకర్ కు కేశవరావు కు సీమ శ్రీనివాస్ కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నమని అన్నారు.

# ఖమ్మం లో జర్నలిస్టుల రిలే నిరాహారదీక్షలు




ఖమ్మం, నేటి శుభోదయ :: జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూధాన్ భూమి, వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటంను జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## అమెరికా-ఇరాన్ మధ్య జరుగుతున్నా యుద్ధం నేపథ్యంలో జిల్లాలో గృహ అవసరాల కొరకు ఎల్పిజి గ్యాస్ కొరత లేదు

**:జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.**



రాజేంద్రనగర్,మార్చి16(నేటి శుభోదయ):జిల్లాలో గృహ అవసరాలకు ఎల్పిజి గ్యాస్ కొరత లేదని వినియోగదారులు ఎటువంటి భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నిల్వలను అందుబాటులో ఉంచినట్లు,ఎల్పిజీ సిలిండర్లు పక్కదారి పట్టకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు,సరైన విధంగా సిలిండర్లు ఉపయోగించేటట్లు చూడడానికి ప్రత్యేక మానిటరింగ్ కమిటీ నియమించినట్లు తెలిపారు.ప్రజలు ఎవరు కూడా ముందస్తు బుకింగ్ లు చేయాల్సిన అవసరం లేదని,వినియోగదారుల అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నట్లు తెలిపారు.బుకింగ్ లు నిలువలపై రోజువారి సమీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కృత్రిమ కొరత సృష్టించే వారిపై చర్యలు తీసుకుంటామని,అటువంటివి ఎక్కడైనా సంభవిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.దీని కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఇది జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆధ్వర్యంలో కొనసాగుతుందని 7989868271 నెంబర్ ను సంప్రదించాలని,కంట్రోల్ రూమ్ నందు సిబ్బంది అందుబాటులో ఉంటారని,ఫిర్యాదుల రిజిస్టర్ నందు నమోదు చేయడం జరుగుతుందని,సంబంధిత గ్యాస్ ఏజెన్సీల ద్వారా సమస్యలను పరిష్కరించి,ఫిర్యాదుదారునికి తగిన సమాధానం ఇవ్వడం జరుగుతుందని,సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను వినియోగదారులు నమ్మరాదని,ఎలాంటి గందరగోళానికి గురికావద్దని తెలిపారు.

## మంథని లైన్ గడ్డ, బొక్కల వాగు కట్ట పై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమములో చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి



మంథని, మార్చి-16 నేటి శుభోదయ:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో సోమవారం మంథని మున్సిపల్ పరిధిలోని లైన్ గడ్డ, బొక్కల వాగు కట్ట పై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముండ్ల పొదలు తొలగించి మురికి కాలువలు, రోడ్లను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు ప్రజలు చెత్తను బయట పడి వేయకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి మా సానిటేషన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు స్రవంతి మద్దికట్ల, ఎల్లంకి వంశీధర్, కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య, హ ఎరుకల రమేష్, వేముల సమ్మయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## జెవివి ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి

**మోరంపూడి సత్యనారాయణ మృతి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారాయణ సోమవారం మృతి చెందారు. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్యనారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్ గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారంభకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్ , కే రామారావు పేర్కొన్నారు ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## హనుమకొండ లో దొంగల బీభత్సం: పట్టపగలే స్కూటీ మాయం



వరంగల్ ప్రతినిధి మార్చి 16 నేటి శుభోదయంహన్మకొండ శివారు ప్రాంతాల్లో దొంగలు బరితెగిస్తున్నారు. భీమారంలోని గౌరీశంకర్ దేవాలయం సమీపంలో తాజాగా చోటుచేసుకున్న ఓ ద్విచక్ర వాహన చోరీ స్థానికంగా కలకలం రేపింది.స్థానిక నివాసి చింతల అనూషకు చెందిన నీలిరంగు హోండా యాక్టివా స్కూటీని ఓ దుండగుడు అందరూ చూస్తుండగానే అపహరించాడు. పట్టపగలే అత్యంత ధైర్యంగా వాహనాన్ని తీసుకుని వెళ్తున్న దృశ్యాలు అక్కడ ఉన్న సీసీటీవీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయ్యాయి. బాధితురాలి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితుడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు.

## జనగణన 2027 కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**



మంథని/పెద్దపల్లి , మార్చి-16 నేటి శుభోదయ:జనగణన 2027 కార్యక్రమాన్ని మన పెద్దపల్లి జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తెలిపారు.సోమవారం జనగణన 2027 కార్యక్రమం నిర్వహణలో భాగంగా తొలిదశలో నిర్వహించనున్న హౌస్ లిస్టింగ్ , హౌసింగ్ సెన్సెస్ సంబంధించి సంబంధిత అధికారులకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ....జనగణన తొలి దశ పై శిక్షణ కార్యక్రమం మార్చి 16 నుండి 18 వరకు మూడు రోజుల పాటు నిర్వహించబడుతుందని అన్నారు.జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల నివాస గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితి, కుటుంబాల వివరాలు తదితర అంశాలను ఈ దశలో నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. జనగణన ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి అధికారి మీద ఉందన్నారు. శిక్షణలో భాగంగా డేటా సేకరణ విధానం, డిజిటల్ పరికరాల వినియోగం, ఫీల్డ్ స్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది అవగాహన పొందాలని తెలిపారు.జిల్లాలో జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికకు అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు సిద్ధమవుతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మండల , మున్సిపల్ , మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కుదుటపడుతున్న తమ్మినేని ఆరోగ్యం

**- ఆందోళన వద్దు, పార్టీ శ్రేణులకు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా సూచన**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: సీపీఐ (ఎం) కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ఆరోగ్య స్థితిగతులు మెరుగువు తున్నాయి. రెండు రోజుల క్రితం ఆయన ఆరోగ్య పరిస్థితులు క్షీణించడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఐసీయూ లో ఉంచి చికిత్స అందిస్తున్న వైద్యులు సోమవారం ఆయన్ను కాజువాలిటిలోకి మార్చారు. ఊపిరితిత్తుల సమస్య , మూత్రపిండాల్లో క్రియాటిన్ లెవెల్స్ పెరగడం, రెండుసార్లు గుండెపోటుకు గురికావడం తదితర అనారోగ్య కారణాలతో ఆయన్ను కుటుంబసభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్య చికిత్సల అనంతరం ఆయన కోలుకుంటున్నారు. కావున పార్టీ శ్రేణులు ఆందోళన చెందవద్దని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు సూచించారు. ఆక్సిజన్ తీసుకోవడం మెరుగయ్యాక మరో రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందని తెలిపారు. తమ్మినేని వీరభద్రాన్ని నున్నా నాగేశ్వరరావు తో పాటు సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం. సాయిబాబు, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్, అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎస్. నవీన్ రెడ్డి, నాయకులు వీరబాబు తదితరులు పరామర్శించారు.

## మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి మార్చి-16 నేటి శుభోదయ: మార్చి 24 లోపు ఎస్సీ యువతీ యువకులు, వార్షిక ప్రణాళిక దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్సీ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు పథకాలను ఆమోదించిందని అన్నారు. 2025-26 వార్షిక ప్రణాళికకు సంబంధించి 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు లోన్ తో లక్ష రూపాయల విలువ గల 100 టూ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 70 శాతం సబ్సిడీ, 30 శాతం బ్యాంకు లోన్ తో 3 లక్షల రూపాయలు విలువ గల 71 త్రీ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు, 7 లక్షల రూపాయలు విలువ గల 15 సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్ సెట్ లను పెద్దపల్లి జిల్లాకు ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుంచి 50 సంవత్సరాల వయసు, వ్యవసాయ పథకాలకు 21 నుంచి 60 సంవత్సరాల వయసు ఉండాలని, అభ్యర్థులు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రం, ఆధాయ ధృవీకరణ పత్రం (గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల) మించి ఉండకుండా ఉండాలని, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు) , పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంప్ సెట్ కోసం కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలని) దివ్యాంగ అభ్యర్థులు అయితే సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటోగ్రాఫ్ తో అభ్యర్థులు తమ దరఖాస్తును నమోదు చేయాలని అన్నారు.నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులు మార్చి 24 లోగా తమ దరఖాస్తులను ఆన్ లైన్ పోర్టల్ . నమోదు చేయాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉప సర్పంచ్ లకు చెక్ పవర్ తొలగించొద్దు

**ఉపసర్పంచ్లు ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తున్నారు**

**కలెక్టరేట్ లో కొత్తూరు మండల ఉపసర్పంచ్ ల వినతిపత్రం**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చ్ 16 : ఉప సర్పంచ్ల చెక్ పవర్ ను తొలగించొద్దని కొత్తూరు మండల ఉపసర్పంచ్ లు సోమవారం కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కొంతమంది సర్పంచులు ఉపసర్పంచుల చెక్ పవర్ తొలగించాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని మీడియాలో వచ్చిందని అన్నారు. అయితే ఈ ప్రతిపాదనను ఉపసర్పంచులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. అలాంటి ప్రక్రియ ఏదైనా ఉంటే ఉపసంహరించుకోవాలని వారు కలెక్టర్ ను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కొత్తూరు మండలం మండలంలోని అన్ని గ్రామాల ఉప సర్పంచులు శంతన్ రెడ్డి,మీసాల ఆరోగ్యం,హనుమంతు నాయక్,శంకర్ నాయక్,వెంకటమ్మ కుమారుడు,వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు వేసవి కాలం ఒంటిపూట బడులు



రాజేంద్రనగర్,మార్చి16(నేటి శుభోదయ):రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల దృష్ట్యా,అంగన్‌వాడీ కేంద్రాలను మార్చి 16,2026 నుండి ఒంటిపూట బడులుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.చిన్నారుల ఆరోగ్యం,భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేయబడ్డాయి.సాధారణ పాఠశాలలకు మార్చి16 నుండి ఒంటిపూట బడులు ప్రారంభమైన నేపథ్యంలో,అంగన్‌వాడీలకు కూడా అదే విధానాన్ని వర్తింపజేస్తూ,ఏప్రిల్ 23 తర్వాత వేసవి సెలవులపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోనుంది.ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది చిన్నారులకు ఎండల నుండి ఉపశమనం లభించనుంది.అంగన్‌వాడీ కేంద్రాల కొత్త సమయాలు.అమలు తేదీ మార్చి16,2026 నుండి ఏప్రిల్ 23,2026 వరకు.పనివేళలు..ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే కేంద్రాలు పనిచేస్తాయి.రేషన్ పంపిణీ..గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు ఇచ్చే టేక్ హోమ్ రేషన్ యథావిధిగా కొనసాగుతుంది.

# ఆకట్టుకున్న మధుర గీతాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్వరాజ్ ఆర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఖమ్మం భక్త రామదాసు కలాక్షేత్రంలో జరిగిన స్వరాజ్ మధుర స్వరాలు వీనుల విందుగా సాగింది.సంస్థ అధినేత జివి కుటుంబరావు సారధ్యంలో జరిగిన సినీ సంగీత విభావరి ఆద్యంతం ప్రేక్షకులను రస డోలికల్లో ముంచెత్తింది .హాయి హాయిగా ఆమని సాగే అనే గీతాన్ని ఇశ్రాయేలు,కీర్తన ఆలపించగా వీవీరెడ్డి స్వప్న పాడిన ఒహోహో ఓ జవరాలా, గణపతిరాజు,స్వప్న,కీర్తనలతో పాడిన కన్నుల్లో మిసమిసలు కనిపించనీ,సిరిమల్లె సొగసు జాబిల్లి వెలుగు,పున్నయ్య ఆలపించిన మ్రోగింది కళ్యాణ వీణ వంటి ఆ పాత మధురాలు సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకున్నాయి.శేఖర్ బాబు,పద్దు వెంకట్,బాజీ పాడిన కొత్త పాటలు హుషార్ నెక్కించాయి .లక్ష్మీనారాయణ,మాలతి అదేవిధంగా కుటుంబరావు మాలతి ఆలపించిన అభినందన మందార మాల అలరించాయి. పురుషోత్తమరావు, దేవమణి, ప్రసన్న,జసింత,లత, నరేష్ లు ఆలపించిన గీతాలు ప్రేక్షకుల మనసులు దోచాయి.



## ఘనంగా వెల్జాల్ గోవిందరాజస్వామి కళ్యాణం

-బి ఆర్ ఎస్ యువ నాయకులు వానరాసి వెంకటేష్



నేటిశుభోదయ: తలకొండపల్లి శ్రీదేవి,శ్రీ భూదేవి,సమేత శ్రీ గోవిందరాజస్వామి కళ్యాణ వైభోగం కన్నుల పండుగగా జరిగింది. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామ శ్రీ గోవిందరాజస్వామి దేవాలయంలో సోమవారం ఏమి రెడ్డి అయ్యప్ప రెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి కళ్యాణం చేసినవారు సొంగాల అర్చన శ్రీనివాస్, రాణి శేఖర్ రెడ్డి, అరుణ కీర్తిశేషులు నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు, వెల్జాల్ గ్రామ ఎస్బిఐ మేనేజర్ సావిత్రి స్వామివారి కళ్యాణాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.సోమవారం ఉదయం స్వామివారికి మహా అభిషేకం, పుష్పార్చన, విష్ణు సహస్రనామం, అనంతర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది,కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన వెల్జాల్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వారణాసి వెంకటేష్ వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో శ్రీ గోవిందరాజస్వామి కళ్యాణంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉంది వచ్చే సంవత్సరం మరింత అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తామని వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,కుమారుడిగా హామీ ఇస్తున్నాను. అతి పురాతనమైన ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేసి భక్తులు నిత్యం పూజ కార్యక్రమాలు చేసే విధంగా చూస్తానని తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అయ్యప్ప రెడ్డి, చౌదర్పల్లి సర్పంచ్ గోపాల్, ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,వెల్జాల్ గ్రామ నాయకులు.ఏఎంసీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,కూన సంతోష్ కుమార్,అయిల్ అంజయ్య గౌడ్,అశోక్ గుప్తా,గోపాల కృష్ణ,తిరుపతి, యాదగిరి, వివిధ గ్రామాల నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి ఎస్సీ యాక్షన్ ప్లాన్ 202526 దరఖాస్తులు ప్రారంభం

కేశంపేట, నేటి శుభోదయ:రంగారెడ్డి జిల్లా గ్రామీణ మరియు పట్టణ నియోజకవర్గాల పరిధిలోని ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ యాక్షన్ ప్లాన్ 202526 కింద పలు పథకాలు అమలు చేయనున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు. ఈ పథకాల కింద ముఖ్యంగా ఈవీ రెండు చక్రాల వాహనాలు, ఈవీ మూడు చక్రాల వాహనాలు వంటి యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించనున్నారు.అర్హత కలిగిన ఎస్సీ యువత ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియ 17-03-2026 నుండి 24-03-2026 వరకు కొనసాగుతుంది.అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు వంటి అవసరమైన పత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు ఉండాలి. అర్హులైన ఎస్సీ యువత అందరూ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా అధికారులు సూచించారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్ వెంకటేశం



గజ్వేల్ నియోజకవర్గం 16 మార్చి 2026 : నేటి శుభోదయం:సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మీనాజీపేట గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ వెంకటేశం సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, రోడ్డు నిర్మాణంలో ఎక్కడ రాజీ పడకుండా అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు, సకాలంలో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు, గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు సహకరించాలని భవిష్యత్తులో మరిన్ని మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తామని, అన్నారు, గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతామని ఇందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు

## మల్కాజిగిరి డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విస్తృతోపన్యాసం



మల్కాజిగిరి, మార్చి 16:మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం విస్తృతోపన్యాస కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించడం, విషయ పరిజ్ఞానాన్ని విస్తరించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బండి రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, హయత్‌నగర్‌కు చెందిన ఆచార్య ఎస్. నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై ద్వితీయ సంవత్సరం లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు 'గామిటోజెనిసిస్' అంశంపై విస్తృతంగా ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా గామిటోజెనిసిస్ ప్రక్రియ, ప్రజనన వ్యవస్థలో దాని ప్రాధాన్యం, గామీట్ల నిర్మాణం, జీవుల జీవన చక్రంలో వాటి పాత్ర వంటి అంశాలను సులభంగా వివరించారు.విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమాన్ని జంతుశాస్త్ర విభాగాధిపతి గుణాకర్ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలపై లోతైన అవగాహన పొందేందుకు ఇలాంటి విస్తృతోపన్యాసాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాలను నిర్వహించేందుకు విభాగం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## యుద్ధం వలన రాబోయే రోజుల్లో యూరియా కొరత

- యుద్ధం నేపథ్యం లో ఏం చేయాలో ఆలోచించలేని మోదీ ప్రభుత్వం

--- మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి



ఖమ్మం, నేటి శుభోదయ ::: అమెరికా ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం వలన రాబోయే రోజుల్లో యూరియా కొరత ఏర్పడ బోతుందని, యుద్ధం నేపథ్యం లో మోదీ ప్రభుత్వం ఏం చేయాలో ఆలోచించలేని స్థితి లో ఉందని రాజ్య సభ సభ్యురాలు రేణుకా చౌదరి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉందని,ఇజ్రాయిల్,ఇరాన్ యుద్ధంతో భారతదేశం ఇబ్బంది పడుతుందన్నారు. ఎల్పీజీ సిలిండర్ పై కేంద్ర ప్రభుత్వం మూడు నెలల్లో 300 రూపాయలు పెంచిందనీ అబద్ధాలు చెప్పే కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నేడు జరగబోయే పార్లమెంట్ సమావేశంలో ఇదే విషయంపై మాట్లాడబోతున్నాను అని స్పష్టం చేశారు.రాబోయే రోజుల్లో రైతులకు నష్టపోయే అవకాశం ఉంది అని,ఈ యుద్ధం వల్ల యూరియా కొరత ఏర్పడే అవకాశం ఉంది అని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో వచ్చే అన్ని నమ్మాల్సిన అవసరం లేదు.సోషల్ మీడియాలో అడ్డగోలు ప్రచారం చేస్తున్నారని, ఇప్పటివరకు జరిగిన యుద్ధంలో ఇరాన్ దే పై చేయి అని అన్నారు. యుద్ధం నేపథ్యంలో ఏం చేయాలో ఆలోచించలేని స్థితిలో ప్రధాని మోడీ ఉన్నాడు అని విమర్శించారు.ఆ భద్రాచలం శ్రీరాము చంద్రుని ఆశీస్సులు దేశ ప్రజలకు ఉండాలనీ ఆకాక్షించారు.ఇంకా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కరెంట్ లేని గూడాలు ఉన్నాయనీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కు బిజెపి ఓటు వేయలేదా, తెలంగాణ రాష్ట్రం అంటే బిజెపి కి ఎందుకు అంత చిన్న చూపు అని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతగానో కష్టపడుతున్నాడనీ అన్నారు.ఆయిల్ తో పాటు ప్లాస్టిక్ రేట్లు పెరిగే అవకాశం ఉంది అని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, టి పి సి సి అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం, టి పి సి సి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, కొత్తగూడెం గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లూరి హనుమంతరావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు షేక్ జలీల్ , వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని మంజుల నరేంద్ర, రంగా జనార్ధన్, ముళ్ళపాటి సీతారాములు, కిలారి అనిల్ కుమార్, గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా మణికొండ ఆర్టిఏ కార్యాలయంలో సర్వర్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు.




రాజేంద్రనగర్,మార్చి16(నేటి శుభోదయ):రంగారెడ్డి జిల్లా మణికొండలోని ఆర్టిఏ కార్యాలయంలో సర్వర్ సమస్యలు తలెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వివిధ పనుల కోసం కార్యాలయానికి వచ్చిన వారు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.సోమవారం ఉదయం నుంచి మణికొండ ఆర్టిఏ కార్యాలయంలో సర్వర్ పనిచేయకపోవడంతో అన్ని సేవలు నిలిచిపోయాయి.డ్రైవింగ్ లైసెన్స్,వాహన రిజిస్ట్రేషన్,వాహనాల ట్రాన్స్‌ఫర్ వంటి ముఖ్యమైన పనులు పూర్తిగా ఆగిపోయాయి.ఉదయం నుంచే కార్యాలయానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురుచూస్తూ నిరాశ వ్యక్తం చేస్తున్నారు.సర్వర్ సమస్యల కారణంగా ఆన్‌లైన్ సేవలు కూడా నిలిచిపోయాయి.దీంతో పనులు పూర్తికాక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే సమస్యను పరిష్కరించి సేవలు పునరుద్ధరించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.



## తహసీల్దార్ కి వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు



వరంగల్ ప్రతినిధి మార్చి 16 నేటి శుభోదయ :కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ విమర్శించారు.సోమవారం వర్ధన్నపేట బీజేపీ మండల అధ్యక్షులు కొండేటి అనిత సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సాహసిల్దార్ ఎదుట నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ..గత రెండున్నర సంవత్సరాలుగా యువతకు నిరుద్యోగ భృతి కల్పిస్తామని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన యువత కు నిరుద్యోగ భృతి కల్పిస్తూ ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలని దీనికోసం వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్నా ఉద్యోగాలను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్త పెన్సషన్లు వెంటనే మంజూరి చేయాలని, స్థానికంగా నిర్లక్ష్యానికి గురైన 100 పడకల హాస్పిటల్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తిస్థాయి పనులు, మొన్నటి వరకు మున్సిపాలిటీ ఎన్నికలలో హామీల వర్షం కురిపించి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తాను స్థానికంగా చేస్తానని ఇచ్చిన హామీలను మొదలు పెట్టాలని, స్థానిక మున్సిపాలిటీలో పేరుకపోయిన ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించాలని వర్ధన్నపేట తహసీల్దార్ కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, నాయకులు నాంపల్లి యాకయ్య, పెద్దురి రాజ్ కుమార్, కుందూరు మహేందర్ రెడ్డి, మండల యువ మోర్చా అధ్యక్షులు పెందోట మహంత్, అడుప రాజు, రాజు,కృష్ణవేణి, రంజన్ ,సంపత్, దేవేందర్ రావు, ఇల్లంద శక్తి కేంద్రం ఇంచార్జ్ సట్ల అనిల్, చెంగల చిరంజీవి, బండారు ప్రశాంత్ , కొండేటి బాబు, వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలను సందర్శించిన ఏసీబీ.



ఏన్కూర్, నేటి శుభోదయ:::ఏన్కూర్ మండల పరిధిలోని మార్లకుంట, నెమలిపురి, హిమాంనగర్, జన్నారం, గార్లఒడ్డు గ్రామాలను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఎస్సై నారబోయిన సంధ్య తో మాట్లాడుతూ.... గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని అన్నారు. గ్రామాల్లో గంజాయి, నాటు సారా లాంటి నిషేధించినటువంటివి సరఫరా జరగకుండా చూడాలని ఆమె కోరారు. ముఖ్యంగా దొంగతనాలపై దృష్టి సారించాలని ఆమె అన్నారు. అక్రమంగా ఇసుక, మట్టి తోలే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్లో కేసుల వివరాలను అడిగి ఆమె తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవి, శంకర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

కాంగ్రెస్ పార్టీ మండల, అధ్యక్షులు హరినాథ్ రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్

మక్తగూడలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 16 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని మక్తగూడ గ్రామపంచాయతీ పరిధిలో పెద్దగుట్ట తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న గుంగల హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేదవాడు సొంత ఇంటిని నిర్మించుకునేలా ప్రజా ప్రభుత్వంలో కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు.కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామపంచాయతీలో సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మండల,మున్సిపాలిటీ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,జండగూడెం సుదర్శన్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రవలీల, గూడూరు సర్పంచ్ దయానంద్ గుప్తా,మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు వద్దే శేఖర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల శ్రీను, కాంగ్రెస్ కార్యకర్త దయ్యాల మల్లేష్,వార్డ్ సభ్యులు చందర్ నాయక్,బీటెక్ రాందాస్ నాయక్,గ్రామస్తులు గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## బంగ్లా వెంకటాపూర్ లో ఘనంగా మల్లన్న స్వామి ఆలయ వార్షికోత్సవం



గజ్వేల్ నియోజకవర్గం 16 మార్చి 2026 : నేటి శుభోదయ సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ మల్లన్న స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి. యాదవ సంఘం అధ్యక్షులు వర్కటం పెద్ద గొల్ల నర్సింలు, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ మల్లన్న స్వామి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, కోలాహలం భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం స్వామి వారికి బోనాలు సమర్పించడం జరిగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాల కార్యక్రమంలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో బంగ్లా వెంకటాపూర్ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.



## లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో గొర్రెగుట్ట గ్రామంలో కొలువైవున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి స్వయంభూః క్షేత్రము ఏకాదశ 11వ వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మెచ్చా నాగేశ్వరావుని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పైడి లక్ష్మణ్ రావు,ఓబులు సత్యనారాయణ, ధనేకుల కృష్ణారావు,యలమంచి రమణ రావు,తాటి ప్రదీప్ చంద్ర,మండల బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మండవ సత్య తదితరులు ఉన్నారు.



## గండిపేట వద్ద విషాదం.. మూసిలో గల్లంతైన ముగ్గురు యువకులు మృతి!



రాజేంద్రనగర్,మార్చి16 (నేటి శుభోదయ):గండిపేట జలాశయం దిగువన ఉన్న మూసి నది పరివాహక ప్రాంతంలో విషాదం చోటుచేసుకుంది.చేపల వేట కోసం వెళ్ళి నిన్న సాయంత్రం గల్లంతైన ముగ్గురు యువకులు మృతి చెందారు.పోలీసులు, రెస్క్యూ టీమ్ చేపట్టిన గాలింపు చర్యల్లో నేడు వారి మృతదేహాలు లభ్యమయ్యాయి.చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి గల్లంతు.మృతులు.. కార్తీక్ (25),గోవర్ధన్ (23),వెంకటేష్ (25).నివాసం మృతులంతా హైదరాబాద్‌లోని ఇబ్రహీంబాగ్ ప్రాంతానికి చెందిన వారు.నిన్న సాయంత్రం గల్లంతవగా,సోమవారం ఉదయం రెస్క్యూ టీమ్స్ సాయంతో పోలీసులు మృతదేహాలను బయటకు తీశారు.మృతదేహాలను ఉస్మాన్ ఆస్పత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు

## కేజీబీవీ,యుఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి.

- నిరసన ప్రదర్శనలో టీఎస్ యూటీఎఫ్ డిమాండ్.



. ఏన్కూర్, నేటి శుభోదయ:: టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేజీబీవీ,యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ (ఐడిఓసి) కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కనీస వేతనం మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ,హెల్త్ కార్డ్స్, అన్ని రకాల సెలవులు వర్తింపచేయాలని మొదలైన ప్రధాన డిమాండ్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చావా. దుర్గాభవాని మాట్లాడుతూ.... రాష్ట్రంలో అత్యంత శ్రమ దోపిడీకి గురవుతున్న ఉద్యోగులు ఎవరైనా ఉన్నారంటే అది కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్రశిక్ష ఉద్యోగులు మాత్రమే అని, వారి వేతనాలు అరకొరగా ఉన్నాయని, సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు.రెగ్యులర్ ఉద్యోగుల తో పాటు వారికి కూడా ప్రతి సంవత్సరం వేతనం పెంచాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వం అమలు చేయటం లేదని అన్నారు. మూడో దశ పోరాట కార్యక్రమంలో భాగంగా ఈనెల 20 వ తేదీన చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమంలో కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఎ ఓ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ,అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు, జిల్లా నాయకులు బుర్రి.వెంకన్న, వల్లంకొండ.రాంబాబు, డి.యస్. నాగేశ్వరరావు, పి.సురేష్, ప్రశాంతి,పద్మ, ఉద్దండ్,సుధాకర్, కేజీబీవీ నాయకులు రాజకుమారి, కవిత, విజయలక్ష్మి, అంబిక, యుఆర్ఎస్ బాధ్యులు విరిత ,సిఆర్పి సంఘ బాధ్యులు నాగేశ్వరరావు, నీలిమ, సత్యవతి , ఐఇఆర్పి బాధ్యులు పుల్లారాణి,పిచ్చయ్య,సాంబశివరావు, మెసెంజర్ల సంఘ బాధ్యులు ఇస్మాయిల్, యూటీఎఫ్ మండల నాయకులు రోజా, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## సిద్ధాపూర్‌లో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ

కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మిశ్రుత్ బేగం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 16 : కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామంలో మా సోమవారం తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీ మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కొత్తూరు మండలం మహిళా విభాగం అధ్యక్షురాలు మిస్రుద్ బేగం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. సిద్ధాపూర్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముప్పై మంది మహిళలకు మూడు నెలల పాటు ఉచితంగా టైలరింగ్ కోర్సు నేర్పించనున్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందేలా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు.ఈ శిక్షణ ద్వారా మహిళలు టైలరింగ్‌లో ప్రావీణ్యం సాధించి తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు ఉత్సాహంగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ విస్లావత్ బాసు నాయక్ మరియు కొత్తూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి మరియు సిద్ధాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లారం శేఖర్ రెడ్డి వార్డు సభ్యులు మాజీ ఎంపీటీసీ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి భవన్ లో ఎం పి వద్దిరాజు రవిచంద్ర



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం రాష్ట్రపతి భవన్ లో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు తదితరులు హాజరయ్యారు. ప్రతి ఏటా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల జరిగే సందర్భంలో రాష్ట్రపతి ఎంపీలను అల్పాహార విందుకు ఆహ్వానించడం ఆనవాయితీ. పార్లమెంట్ మలి విడత బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆహ్వానం మేరకు ఎంపీ రవిచంద్ర, దామోదర్ రావు తదితరులు సోమవారం ఉదయం రాష్ట్రపతి భవన్ సందర్శించి అల్పాహారం, తేనీరు స్వీకరించారు.



## గ్యాస్ కొరత తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న హాస్టల్, హోటల్ యాజమాన్యాలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. ఐటీ కంపెనీలలో పనిచేసే యువత కి హాస్టల్ లో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ల కొరత తో తీవ్ర ఇబ్బందులకి గురి అవుతున్నారు. ప్రైవేట్ హోటల్ లు సైతం గ్యాస్ సిలిండర్ దెబ్బ తో విలవిల లాడుతున్నాయి. ఇప్పటికే పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 20 శాతం మాత్రమే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ అందుబాటులో ఉందని తేల్చి చెప్పడం తో హాస్టల్, హోటల్ నిర్వాహకులు కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తూ వంటల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కట్టెల పొయ్యి అందరికీ ఆశించిన స్థాయిలో వసతులు లేకపోవడం తో కొందరు నిర్వాహకులు మూసి వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. బ్లాక్ లో కమర్షియల్ సిలిండర్ ధర బ్లాక్ మార్కెట్ లో రూ 8000 వరకు చేరిందని దానినీ అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా ఎన్.జి.ఓ కో కన్వీనర్ దేవరకొండ బాలకృష్ణ స్పష్టం చేశారు. సమస్యను అధిగమించే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం కి రాష్ట్ర ప్రభుత్వం విన్నవించి సమస్య పరిష్కారం చేసి హాస్టల్ , హోటల్ నిర్వాహకులకి ఊరట కలిగించాలని ఆయన తెలిపారు.

## మాదాపూర్ ఆదిత్య నగర్ ముస్లింలకి రంజాన్ తోఫా పంపిణీ..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ..:రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్య నగర్ కాలనీలో గల మసీదు వద్ద జరిగిన బట్టల పంపిణీ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు బట్టలను పంపిణి చేసిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దేవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదర సోదరిమణులకు పండుగను ధనిక ,పేద బేధం లేకుండా సుఖసంతోషాలతో జరుపుకునేందుకు వీలుగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పెద్ద మనస్సుతో బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది అని, వారి కుటుంబాలలో సంతోషం వెల్లివిరియాలనే ఉద్దేశ్యంతో బట్టల పంపిణీ చేపట్టడం జరిగినది అని , ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని, రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని ,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని , ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని , ముస్లింల అభివృద్ధికి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని ,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా, వారికి ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగ లకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం, పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని ఆ అల్లా కరుణకటాక్షాలు పొందేందుకు అల్లా కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం, సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో పనితీరుపై ఆందోళన

**తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులను సమీక్షించండి,**

**నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో జాతీయ నాయకత్వానికి సూచన,**

**జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు**

**లక్కాకుల అనిల్ కుమార్,**



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి, మార్చి 16:తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో సంస్థ పనితీరుకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయని సంస్థకు చెందిన కొందరు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు మానవ హక్కులను పరిరక్షించడం బాధితులకు సహాయం చేయడం సమాజంలో నేరాలను నియంత్రించడం వంటి మహత్తర లక్ష్యాలతో ఈ సంస్థ స్థాపించబడినప్పటికీ తెలంగాణలో ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని వారు పేర్కొన్నారుసంస్థ అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసిన పలువురు క్రియాశీల సభ్యులకు తగిన గుర్తింపు లేకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారని తెలిపారు రాష్ట్ర స్థాయి నాయకత్వం సంస్థను బలోపేతం చేయడం ప్రజా సమస్యలు మరియు మానవ హక్కుల అంశాలపై చురుకుగా స్పందించడం వంటి విషయాల్లో తగిన చొరవ చూపడం లేదని ఆరోపించారుసమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ అవి సంస్థ అసలు లక్ష్యాలు బాధ్యతలపై సరైన దృష్టి పెట్టడం లేదని ఈ పరిస్థితుల వల్ల తెలంగాణలో సంస్థ యొక్క అసలు ఉద్దేశ్యం బలహీనపడుతోందని నిబద్ధత కలిగిన సభ్యులు భావిస్తున్నారని చెప్పారు ఈ నేపథ్యంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో జాతీయ నాయకత్వం తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి సంస్థ పారదర్శకంగా బాధ్యతతో నిబద్ధతతో పనిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ మీట్ ద్వారా విజ్ఞప్తి చేశారు అయితే తమ ఉద్దేశ్యం ఎవరినీ వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం కాదని సంస్థను బలోపేతం చేసి అది నిజంగా ప్రజలకు సేవ చేస్తూ మానవ హక్కులను రక్షించేలా చేయడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు,

## బొడ్రాయి పండుగ విచ్చేసిన సిపిఐ పార్టీ అగ్ర నాయకులు

**:సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే ఆనంద్ గౌడ్.**




రాజేంద్రనగర్,మార్చి16(నేటి శుభోదయం): రాజేంద్రనగర్ మండలంలోని మైలార్ దేవ్ పల్లిలో బొడ్రాయి పండుగ సందర్భంగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే ఆనంద్ గౌడ్,మండల సహాయ కార్యదర్శి జె.విజయానంద్ గౌడ్,మండల కౌన్సిల్ సభ్యులు,జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు జే సదానంద గౌడ్ పిలుపు మేరకు బొడ్రాయి పండుగకు హాజరైన సిపిఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి,రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పానగంటి పర్వతాలు,ఓరుగంటి యాదయ్య,రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం,మండల కౌన్సిల్ సభ్యులు ఎండి సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

## సప్త ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాల దేవి నాగేష్ షేట్కార్ దంపతులు



నారాయణఖేడ్ మార్చి 16 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ మండలం చప్తా (కే) గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహించిన అఖండ హరి నామ సప్త కార్యక్రమం ముగింపు కార్యక్రమంలో సోమవారం నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ మాల దేవి నాగేష్ కుమార్ షేట్కార్ దంపతులు, పీసీసీ సభ్యులు కె. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు అందరూ నిండు కలశంతో ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అలాగే అంబదాస్ మహారాజ్ గారు కలకీర్తన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఊరేగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొండి గౌరెల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**అధ్యక్షులు తెరటి భరత్ కుమార్ ముదిరాజ్.**

**కార్యదర్శిగా గుడాల వెంకటేష్ ముదిరాజ్.**

**జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ సామ్సన్. ఆధ్వర్యంలో ఎన్నిక.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 16:యాచారం మండలం మొండి గౌరెల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి సోమవారం ఉదయం గ్రామంలోని ముదిరాజ్ సంఘం భవనంలో డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్ సిహెచ్ సామ్సన్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. సంఘం సభ్యుల సమక్షంలో 9 మంది మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తదనంతరం అధ్యక్షులుగా,తేరటి భరత్ కుమార్ ముదిరాజ్ , కార్యదర్శి గా గుడాల వెంకటేశ్ ముదిరాజ్,ఉపాధ్యక్షులుగా కర్నాటి కళ్యాణ్ ముదిరాజ్‌లి కమిటీ మెంబెర్స్ గా తీగల దశరథ, సంగెం రవి, మదం జంగయ్య, మేకల యాదయ్య,గుడాల రాములు, సంగెం శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు గంగనమోని రమేష్, పెద్దమ్మ యాదయ్య, కర్నాటి నరేష్ పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి.

**ప్రపంచశాంతిని నెలకొల్పి యుద్ధం వల్ల గ్యాస్**

**.పెట్రోల్ కొరతను భారత ప్రభుత్వం తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలి**

**:సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు డిమాండ్.**



రాజేంద్రనగర్, మార్చి16(నేటి శుభోదయ):ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధం వల్ల దేశంలో పెట్రోల్, గ్యాస్ కొరత ఏర్పడి ప్రజలు తీవ్రంగా అవస్థలు పడుతున్నారని,తక్షణమే యుద్ధాన్ని ఆపాడనికి భారత ప్రభుత్వం చొరవ చూపాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. యుద్ధం వద్దు ప్రపంచశాంతి ముద్దు ఇరాన్ పై యుద్ధోన్మాదని తక్షణమే ఆపాలని. గ్యాస్ పెట్రో కొరతను నివారించాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ మండల కేంద్రంలో వంట గ్యాస్ పొయ్యి పట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసన ధర్నాసిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. గల్ఫ్ దేశాలలో ఆయిల్ నిక్షేపాలపై కన్ను వేసిన అమెరికా ఎలాగైనా అక్కడ ఉన్న ప్రభుత్వాలను కూల్చి తమకు అనుకూలమైన ప్రభుత్వాలను తెచ్చుకోవడానికి మాట వినని ఇరాక్ పైన దాడి చేసి ఆ దేశ సుప్రీమును హతమార్చడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. ఇరాన్ పై యుద్ధం వల్ల భారతదేశంలో తీవ్రమైన గ్యాస్ కొరత పెట్రో ఇంధనం కొరత ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఇది భారత ప్రధానికి కనబడడం లేదా అని ఆయన ప్రశ్నించారు. యుద్ధం ఇదే విధంగా కొనసాగితే రాబోయే కాలంలో గ్యాస్ ఇంధనం కొరతతో పాటు ఆహార ధాన్యాల కొరత కూడా ఏర్పడే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. అమెరికా ఆధిపత్యం కోసం జరిగే యుద్ధాలు ప్రపంచ ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయని అమెరికా ధన దాహానికి పేద దేశాలు నలిగిపోతున్నాయని ఆయన ఆవేదన చెందారు. అమెరికా యుధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచ దేశాలన్నీ ఏకం కావాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వం తటస్థ వైఖరి విడనాడి తన స్నేహితుడైన ట్రంప్ ను ప్రశ్నించాలని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి,శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి,ఏఐటియుసి మండల కార్యదర్శి గిలక రాజు,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు శ్రీను,ఏఐటియుసి నాయకుడు ప్రవీణ్ కుమార్ గౌడ్,నరేష్ నాయక్,ఇతర కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా చౌదరి ని కలిసిన రిటైర్డ్ ఉద్యోగులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ని ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వారు పడుతున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తెచ్చారు. ఉద్యోగులకు, ఉద్యోగ సమయంలో దాచుకున్న సొమ్మును వెంటనే అందజేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళమని పి ఆర్ పి ఏ ఖమ్మం జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు (వైవి) రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి కి ప్రాతినిధ్యం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, పి ఆర్ పి ఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్త శ్రీనివాసరావు, సూరంపల్లి రామారావు పాల్గొన్నారు.

## టి.జి.వై. ఏ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్



- నేటి యువత ఆదర్శంగా ఉండాలి ఖమ్మం, నేటి శుభోదయ ::: మేర యువ భారత్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని టి.ఎస్. క్యాబ్ వేదికగా జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుండి ఎంపికైన వారిలో తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు 13 మంది ఎంపిక కావడం విశేషం ఈ నెల 9 నుండి 13 వరకు జరిగిన ఈ కార్యక్రమంలో అనేక అంశాలలో ప్రతిభ కనబరిచి మేధావులతో ఉపన్యాసాలలో పాల్గొని 5 రోజులపాటు సాగిన ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సంస్థ సభ్యులను తెలంగాణ గ్రాడ్యుయేట్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోడిరెక్క ఉమా శంకర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశానికి బలమైన సంపద అని చెడు మార్గంలో కాకుండా ఇలాంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొన్నపుడే వారి శక్తి యుక్తులు దేశానికి ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా వారికి ధ్రువపత్రాలు అందించి అభినందించారు.

## పంచాయతీ కార్యదర్శి సురేష్ కు నివాళులర్పించిన అధికారులు, నాయకులు.




ఏన్కూర్, నేటి శుభోదయ::ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఆకస్మిక మృతి చెందడంతో తిమ్మారావుపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సంతాప సభను ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ గుగులోతు సుమలత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సురేష్ మృతితో గ్రామంలో తీవ్ర విషాద వాతావరణం నెలకొందని , అనేక సేవలు చేసి ప్రజలు అప్పుడు గా ఉన్నారని ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరని పలువురు అన్నారు . చిన్న వయసులో మృతి చెందటం బాధాకరమైన విషయం అని సురేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని పలువురు వ్యక్తం చేశారు. ఆయన గుర్తు చేసుకుంటూ పలువురు భావోద్వేగానికి గురయ్యారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి పలువురు అధికారులు, సెక్రటరీ లు, నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మండల పంచాయతీ అధికారి జీవీఎస్ నారాయణ, పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొనకంచి రామకృష్ణ, బాదావత్ బాలాజీ, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కూరాకుల వెంకటేశ్వరరావు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, వెటర్నరీ డాక్టర్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు లో పలు అంశాలపై చర్చించిన ఎంపీ రవిచంద్ర



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణలో మిషన్ భగీరథ (జల్ జీవన్ మిషన్) అమలును కేంద్ర ప్రభుత్వం మెచ్చుకుందా? ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల వంటి గిరిజన, మారుమూల ప్రాంతాలలో తాగునీటి సదుపాయం ఒక సవాలుగా మారిందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. తెలంగాణలో "జల్ జీవన్ మిషన్" పనులపై స్వతంత్ర మూడవ పక్ష తనిఖీలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదా అని రాజ్యసభలో సోమవారం ఆయన "జల్ జీవన్ మిషన్"కు సంబంధించిన బడ్జెట్ పై చర్చలో పాల్గొంటూ ప్రశ్నించారు. ఎంపీ రవిచంద్ర లేవనెత్తిన ప్రశ్నలకు జలశక్తి మంత్రి సీ.ఆర్.పాటిల్ బదులిస్తూ,దేశం మొత్తంమీద "జల్ జీవన్ మిషన్"పథకంలో కేంద్ర ప్రభుత్వ సహాయం పొందని రెండు రాష్ట్రాలు ఉన్నాయని తెలిపారు. వాటిలో ఒకటి బీహార్ కాగా,రెండవది తెలంగాణ అని,ఈ రెండు రాష్ట్రాలు కూడా తమ సొంత నిధులతో ముందుకెళ్లాయని చెప్పారు. ఇప్పుడు నిధులు కావాలని కోరుతున్నారని,కానీ ఆ పథకం గడువు ముగిసినందున ఆ రాష్ట్రాలను "జల్ జీవన్ మిషన్" చేర్చలేమని పాటిల్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2024లో ఈ పథకాన్ని మొదలు పెట్టడం జరిగిందని, దీనిని 2028 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ఆ రెండు రాష్ట్రాలు ఎటువంటి ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్)సమర్పించని కారణంగా ఈ పథకాన్ని మంజూరు చేయలేదని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.




## వికారాబాద్‌లో ఇష్టానుసారంగా పార్కింగ్ అధికారుల నిర్లక్ష్యంతో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య



నేటి శుభోదయ వికారాబాద్ 16మార్చి:వికారాబాద్ పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా ఎస్‌బిఐ బ్యాంక్ పక్కన ఉన్న ఉడిపి శ్రీకృష్ణ హోటల్ వద్ద వాహనదారులు ఇష్టారాజ్యంగా వాహనాలు పార్క్ చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ ప్రాంతం నిత్యం జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశం కావడంతో రోడ్డు మీదే కార్లు, బైకులు ఎక్కడ పడితే అక్కడ నిలిపివేస్తున్నారు. ఫలితంగా రహదారి సన్నగా మారి ట్రాఫిక్ నిలిచిపోవడం, వాహనదారులు మరియు పాదచారులు ఇబ్బందులు పడటం సాధారణంగా మారింది.ప్రధానంగా బ్యాంక్, హోటల్, ఇతర వ్యాపార సంస్థలు ఉండటంతో ప్రజలు ఎక్కువగా వచ్చే ఈ ప్రదేశంలో సరైన పార్కింగ్ వ్యవస్థ లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. ఇంత కీలకమైన ప్రాంతంలో కనీసం పార్కింగ్ కోసం సూచించే బోర్డులు కూడా ఏర్పాటు చేయకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ట్రాఫిక్ నియంత్రణకు బాధ్యత వహించే అధికారులు కూడా ఈ సమస్యపై పెద్దగా దృష్టి సారించకపోవడం వల్ల పరిస్థితి రోజురోజుకు మరింత క్లిష్టంగా మారుతోంది.స్థానిక ప్రజలు మరియు వ్యాపారులు కూడా ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలను గుర్తించడం, పార్కింగ్ బోర్డులు ఏర్పాటు వికారాబాద్ పట్టణంలో ముఖ్యమైన ప్రదేశాల్లో ఇష్టానుసారంగా పార్కింగ్ కొనసాగుతుండడం వల్ల ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## బిజెపి పార్టీ సంస్థగతంగా పటిష్టంగా ఉండేందుకు కార్యకర్తలు అంతా సంఘటితమైనే సాధ్యం:టి అంజన్ కుమార్ గౌడ్.

**రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ఎన్నుకోబడిన ఉపాధ్యక్షులుగా కొండకళ్ళ నరేందర్ రెడ్డి,సిహెచ్ ఇంద్రలను సన్మానించిన కార్యకర్తలు.**



రాజేంద్రనగర్,మార్చు16(నేటి శుభోదయ):బిజెపి పార్టీ సంస్థగతంగా పటిష్టంగా ఉండేందుకు కార్యకర్తలు అంతా సంఘటితమైనే సాధ్యమవుతుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్ తెలిపారు. సోమవారం మణికొండ,నెక్నాపూర్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్ విచ్చేశారు. అలాగే రంగారెడ్డి జిల్లా నూతనంగా ఎన్నుకోబడిన ఉపాధ్యక్షులుగా కొండకళ్ళ నరేందర్ రెడ్డి,సిహెచ్ ఇంద్రను మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ శాఖ కార్యకర్తలు అందరూ కలిసి సన్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ,నేక్నాపూర్ డివిజన్ సంబంధించిన కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సంతాపూర్‌లో విషాదం ఉపసర్పంచ్ అంజయ్య మృతి



కేశంపేట, నేటి శుభోదయ :రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం సంతాపూర్ గ్రామ ఉపసర్పంచ్ బిజ్జారపు అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. టమాటా పంట నారు కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతం పెనుగొండకు వెళ్లిన సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తాను ప్రయాణిస్తున్న వాహనం మరో వాహనాన్ని ఢీకొట్టడంతో జరిగిన ప్రమాదంలో అంజయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ విషాద వార్త సంతాపూర్ గ్రామానికి చేరడంతో గ్రామమంతా శోకసంద్రంగా మారింది. అంజయ్య మృతదేహాన్ని తీసుకురావడానికి కుటుంబ సభ్యులు, గ్రామ నాయకులు పెనుగొండకు వెళ్లినట్లు తెలిసింది. మృతదేహం ఈరోజు రాత్రికి గ్రామానికి చేరుకోనుండగా, నేడు మంగళవారం సంతాపూర్ గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండే స్వభావం కలిగిన అంజయ్య అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సగం ధరకు కోడిగుడ్లు



(ఏనిగండ్ల శ్రీనివాస్ రావు సీనియర్ జర్నలిస్ట్) ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇరాన్-అమెరికా-ఇజ్రాయిల్ మధ్య గత పక్షం రోజులుగా యుద్ధం జరుగుతుండటంతో విదేశాల నుంచి మనం దిగుమతి చేసుకునే పెట్రోలియం ఉత్పత్తుల రవాణాకు ఆటంకం కలిగి తీవ్ర ప్రభావం పడి, పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగి ఆ ప్రభావం భూ,వాయు, జల రవాణాల పై పడి చార్జీలు పెరిగివివిధ రకాల వస్తువులు ధరలు పెరుగుతాయన్న ఆందోళన ఒకవైపు నెలకొనగా మరోవైపు మన దేశం నుంచి ఇతర దేశాలకు కొన్ని రకాల వస్తువుల ఎగుమతులు నిలిచిపోయి ధరలు తగ్గుతున్నాయి. భారతదేశం నుండి కోడిగుడ్ల ఎగుమతులు నిలిచిపోయాయి. దీంతో దేశీయ మార్కెట్లో గుడ్ల ధరలు సగానికి సగం తగ్గాయి. గుడ్లు కోళ్ళఫారాలు దాటడం లేదు రోజుకు రూ.4 కోట్ల విలువైన ఎగుమతుల నిలిచిపోయాయి యుద్ధంతో పౌల్ట్రీ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుంది. పశ్చిమాసియాలో యుద్ధ అనిశ్చితి తెలంగాణ పౌల్ట్రీ పరిశ్రమకు శరాఘాతంలా మారింది. ఈ ప్రభావంతో పది రోజులుగా రోజుకి రూ.4 కోట్ల విలువైన కోడిగుడ్ల ఎగుమతులు నిలిచిపో యాయి. కొందరు రైతులు, పౌల్ట్రీ పరిశ్రమల యజమానులు గుడ్డును ఫారాల్లోనే నిల్వ చేస్తుండగా,నిల్వ సౌకర్యం లేని వారు ధరలు తగ్గించి స్థానిక మార్కెట్లలో విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారు. సాధారణ పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే గుడ్లు కార్గో ద్వారా గల్ఫ్ దేశాలకు ఎగుమతి అవుతుంటాయి.యుద్ధం ప్రారంభమైన తర్వాత విమానాల రాకపోకలపై ఆంక్షలు విధించడంతో ఎగుమతులు నిలిచిపోయాయి. బయటి నుంచి డిమాండ్ లేకపోవడంతో ధరలు భారీగా పడిపో యాయి. విపణిలో హోల్‌సేల్‌గా ఒక గుడ్డు ధర రూ.4.20 ఉండగా, రిటైల్‌గా రూ.5కు అమ్ముతున్నారు. మరోవైపు రిటైల్ అమ్మకందారులు తమ దుకాణాల్లో స్టాకు ఎక్కువగా ఉన్నాయని, కొత్తగా ఆర్డర్లు తీసుకొవడానికి ఆసక్తి చూపించడం లేదు. దీంతో పౌల్ట్రీపాం యజమానులు, రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇది పౌల్ట్రీ రంగానికి ఊహించని సంక్షోభం.యుద్ధం ఇలాగే కొనసాగితే పరిశ్రమ తీవ్ర సంక్షోభంలోకి కూరుకు పోయే అవకాశం ఉంది.యుద్ధం నేపథ్యంలో భారత్ నుంచి కోడి గుడ్ల ఎగుమతికి తీవ్ర అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో గుడ్ల నిల్వ పెరిగిపోతున్న కారణంగా వాటి రేటు సగానికి పైగా తగ్గిస్తున్నట్లు నెక్ తాజాగా ప్రకటించింది హోల్ సేల్ మార్కెట్ లో గుడ్డు రేటు కేవలం 3 రూపాయల 50 పైసలుగా ఉంటుంది. రిటైల్లో 4 రూపాయల 20 పైసలుగా ఉంది. ఇదే గుడ్డు ధర గత జనవరి నెల వరకు చలి వాతావరణం నేపథ్యంలో ఒక్కటి ఏడు రూపాయల వరకు పలికింది ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు పెరగడంతొ గల్ఫ్ దేశాలకు ఎగుమతులు నిలిచిపోయి. ఆపిల్, అరటి, మంగో, చీని, వంటి ఉత్పత్తుల ఎగుమతులు ఆగిపోవడంతో రైతులు నష్టపోతున్నారు. అరటి ధర కిలో రూ.25 నుండి రూ.10కి పడిపోయింది "ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెంచింది, ఇది ప్రపంచ ఇంధన సరఫరాలకు కీలకమైన ప్రాంతం. ఇది చమురు ధరలు పెరగడానికి, ఆర్థిక మార్కెట్లలో అనిశ్చితి పెరగడానికి దారితీసింది. దేశీయ మార్కెట్లో గుడ్ల ధరలు తగ్గడం- రైతులకు నష్టం వాటిల్లుతుంది.రూ. 4 మార్క్ కంటే దిగువకు ధరలు, ఎగుమతులు నిలిచిపోవడంతో పౌల్ట్రీ పరిశ్రమకు భారీ మొత్తంలో నష్టం చేకూరుతుంది. పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతల కారణంగా పోర్టులు, ఎయిర్ పోర్టులు మూసివేయడం పౌల్ట్రీ పరిశ్రమపై భారీ ప్రభావం పడుతోంది.

## ప్రైవేట్ కంపెనీల కుట్రలను న్యాయపరంగా తిప్పికొడతాం ఆయిల్ పామ్ రైతు సంక్షేమ సంఘం



దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ-ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయంలో ప్రైవేట్ కంపెనీలు చేస్తున్న కుట్రలను న్యాయపరంగా తిప్పికొడతామని ఆయిల్ పామ్ రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని అల్లిపల్లి గ్రామంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో అశ్వరావుపేట, పెదవేగి కర్మాగారాల నూనె దిగుబడిని సరాసరి చేసి గెలలకు ధర నిర్ణయించేవారని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో అప్పారావుపేటలో అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో కొత్త ఆయిల్ పామ్ కర్మాగారం నిర్మించామని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా పండిన ఆయిల్ పామ్ గెలలను అశ్వరావుపేట కర్మాగారం నిలిపివేస్తే అప్పారావుపేటలో, అప్పారావుపేట కర్మాగారం నిలిపితే అశ్వరావుపేటలో గానుగ ఆడటం జరుగుతుందని వివరించారు. రెండు కర్మాగారాల్లో అత్యధిక నూనె దిగుబడి సాధించిన కర్మాగారాన్ని ఆధారంగా తీసుకుని రైతులకు గెలల ధర నిర్ణయించాలని ఆయిల్ పామ్ రైతు సంఘం తరఫున చేసిన పోరాటం ఫలించిందన్నారు.గత ఐదేళ్లుగా అత్యధిక దిగుబడి సాధిస్తున్న అప్పారావుపేట ఆయిల్ పామ్ కర్మాగారం దిగుబడినే ఆధారంగా తీసుకుని రైతులకు గెలల ధరను ఆయిల్ ఫెడ్ చెల్లిస్తోందని తెలిపారు. అయితే రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క కర్మాగారం కూడా పూర్తి చేయని ఏడు ప్రైవేట్ కంపెనీలు కలిసి అశ్వరావుపేట, అప్పారావుపేట కర్మాగారాల ఆయిల్ రికవరీని సరాసరి చేసి గెలల ధర ఇవ్వాలని ఇటీవల హైకోర్టును ఆశ్రయించాయని చెప్పారు.ప్రైవేట్ కంపెనీల ప్రయత్నాలను అడ్డుకుని రైతులకు అత్యుత్తమ దిగుబడి ఆధారంగానే గెలల ధర దక్కేలా ఆయిల్ పామ్ రైతు సంఘం తరఫున సుప్రీంకోర్టు, హైకోర్టుకు చెందిన ఇద్దరు న్యాయవాదులతో ఈ నెల 26న హైకోర్టులో వాదనలు వినిపించనున్నామని తెలిపారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నాయకులు పైడి వెంకటేశ్వరరావు, కె.వి. సత్యనారాయణ, కొయ్యల అచ్యుతరావు, దొడ్డ ప్రసాద్, ఎర్ర వసంతం, మనం అప్పారావు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కేశవరం గ్రామంలో ఘనంగా ఇఫ్తార్ విందు

### డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరు



మూడు చింతలపల్లి, మార్చి 16: మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కేశవరం గ్రామంలోని సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్‌మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముస్లిం సోదరులు పవిత్రంగా పాటించే రంజాన్ ఉపవాసాల అనంతరం జరిగే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, పరస్పర గౌరవాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యుడు మహమ్మద్ ముజీబ్ ముదిన్, మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, జిల్లా రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ (ఆర్‌టీఏ) సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ శిరీష కృష్ణారెడ్డి, అదిలాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ నాయకుడు మహమ్మద్ షఫీ రుద్దిన్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ పేరుతో గ్రామాభివృద్దిని అడ్డుకుంటుండ్లు

- కేంద్ర ప్రభుత్వ నిధులను ఎందుకు కేటాయించరు
- ఈజీఎస్ పనులు జరిగే ప్రతి ఊరికి నిధులువ్వాల్సిందే
- సమస్యల పరిష్కారానికే సర్పంచ్‌ల ఫోరం ఏర్పాటు
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, మార్చి-16 నేటి శుభోదయ :పార్టీ పేరుతో గ్రామాల అభివృద్దిని కాంగ్రెస్ ప్రభుత్వం, పాలకులు అడ్డకుంటున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో మంథని, కాటారం డివిజన్ పరిధిలోని గ్రామ సర్పంచ్‌ల ఫోరంను ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరీ చేసిందని, నిధుల కేటాయింపులో ప్రభుత్వం కొన్ని గ్రామపంచాయతీలపై వివక్ష చూపిందన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ మద్దతు పర్చిన సర్పంచ్‌లు గెలిచిన కొన్ని గ్రామాలకు ఒక్క రూపాయి కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధి హామీ పథకం పనులు ఏ గ్రామంలో జరిగితే ఈ పథకం ద్వారా ఆగ్రామానికి నిదులు కేటాయించాల్సి ఉంటుందని, కానీ కేంద్రం నిధులు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పార్టీల పేరుతో వివక్ష చూపుతోందని ఆయన ఆరోపించారు. గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పుతున్న క్రమంలో ఆ గ్రామాలకు నిధులు కేటాయించకుండా అభివృద్దిని అడ్డుకుంటున్నారని ఆయన అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసమే సర్పంచ్‌ల ఫోరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కడ ఏ సర్పంచ్‌కు సమస్య వచ్చినా ఫోరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అంతకు ముందు మంథని, కాటారం డివిజన్ సర్పంచ్‌ల ఫోరంను ఏర్పాటు చేశారు. మంథని డివిజన్ బి ఆర్‌ఎస్ పార్టీ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా విలోచవరం సర్పంచ్ కొండ ప్రేమలత. కాటారం డివిజన్ బి ఆర్‌ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా కాటారం సర్పంచ్ పంతగాని సడవలి, ప్రధాన కార్యదర్శిగా దుబ్బపేట సర్పంచ్ భూక్య రవీందర్ నాయక్. ఉపాధ్యక్షుడిగా స్థంభంపల్లి పీపీ సర్పంచ్ జంగిడి కీర్తనలను నియమించారు.

## ,మోమిన్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురిపై కేసులు కోర్టు నాలుగు రోజుల జైలు శిక్ష



నేటి శుభోదయ వికారాబాద్ 16 మార్చి : 16మార్చి 2026 మోమిన్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు వ్యక్తులపై పెట్టి కేసులు నమోదు చేయబడినాయి. కసలాబాద్ గ్రామానికి చెందిన సంద్ర మొగులయ్య మరియు సంద్ర కృష్ణయ్య పరస్పరం గొడవపడడంతో పోలీస్ స్టేషన్‌కు తీసుకురాగా, ఎస్.ఐ. భారత్ భూషణ్ వారి పై కేసు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన వికారాబాద్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ రెండో తరగతి కోర్టు న్యాయమూర్తి మయబ్రహ్మ నర్సింహ ఇద్దరికీ నాలుగు రోజుల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించారు.అలాగే ఏనుకతల గ్రామానికి చెందిన గోపాల్ తన అన్నతో ఇంటి విషయమై గొడవపడడంతో మోమిన్పేట్ పోలీస్ స్టేషన్‌కు రావడంతో, ఆయనపై కూడా ఎస్.ఐ. భారత్ భూషణ్ పెట్టి కేసు నమోదు చేశారు. ఈ కేసులో కూడా కోర్టు గోపాల్‌కు నాలుగు రోజుల జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించింది.

## ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్...

- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్
- కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీఆశ్రమ్‌లోనే
- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ



మంథని, మార్చి-16 నేటి శుభోదయ:అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన బండారి రాజబాపు ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో అందే రాజబాపు గారి భార్య రమాదేవి మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. ఆదివారం జనార్ధన్ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

## ఫార్మసీ అధికారులకు ఆన్లైన్ రిపోర్టింగ్ పై శిక్షణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 16 నేటి శుబోదయ :జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని ఫార్మసీ అధికారులకు డ్రగ్ అండ్ వ్యాక్సిన్ డిస్ట్రిబ్యూషన్ మేనేజ్మెంట్ సిస్టం పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ హాజరయ్యారు.ఈ శిక్షణను డిడిఎం నారాయణ ఇవ్వడం జరిగింది.ఇంతవరకు ఈ ఔషధీ ద్వారా ఆన్లైన్లో డ్రగ్స్ రిసీవ్డ్,డిస్ట్రి బూషన్,బ్యాలెన్స్,ఎకనాలెడ్జ్మెంట్ జరిగేవి,ఫ్యామిలీ ప్లానింగ్ లాజిస్టిక్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా తాత్కాలిక పద్ధతులైన ఓరల్ పిల్స్,నిరోధ్,ఐయుడి,పిపిఐయుసిడి,అంతరా ఇంజక్షన్ లాంటివి సపరేటుగా ఆన్లైన్లో రిపోర్టింగ్ జరిగేవనీ ఇప్పుడు ఈ రెండింటిని డివిడిఎంఎస్ డ్రగ్స్ అండ్ వ్యాక్సినేషన్ డెసిషన్ మేనేజ్మెంట్ సిస్టంతో కలిపి చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ..సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలన్నారు.అందుబాటులో ఉన్న మెడిసిన్స్ లిస్ట్ అవుట్ చేసి ప్రదర్శించాలన్నారు.స్టాక్ రిజిస్టర్స్,డిస్ట్రిబ్యూషన్ రిజిస్టర్స్,అందుబాటులో ఉండాలన్నారు.ఎక్స్పైర్ మందులను వెంటనే



తొలగించాలన్నారు.ఈరోజు నేను ఎంట్రీ చేయాలన్నారు.ఈవిన్లో డ్యూ లిస్టు ప్రకారంగా ఎంట్రీ చేయాలన్నారు.వైద్యాధికారులకు పిహెచ్సి సిబ్బందికి మధ్య సమన్వయం చాలా అవసరం అన్నారు.అత్యవసర కిట్టులను అందుబాటులో ఉంచాలని,ఐఎల్ఆర్,డి ఫ్రీజర్ లో టెంపరేచర్ మెయింటైన్ చేయాలన్నారు.రికార్డ్స్ రిపోర్ట్స్ మెయింటైన్ చేయాలని,రోజు రోజుకు పెరుగుతున్న అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు వడ దెబ్బలకు గురి అయ్యే అవకాశం ఉందని ఆశా కార్యకర్తలు అందరూ ప్రతి గృహ సందర్శనలు ఒకటో నెంబర్ గురైన రోగులను గుర్తించి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ ను అందించాలన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్వేత,డిస్ట్రిక్ట్ ఎపిడమాలజిస్ట్ డాక్టర్ శ్రావ్య,ఫార్మసీ సూపర్వైజర్ నారాయణ,డిడిఎం లు నారాయణ,పృథ్వి,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు,హెచ్ ఈ ఓ శ్రీనివాస్ వివిధ పీహెచ్సీల నుండి విచ్చేసిన ఫార్మసిస్టులు డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో(52) ఫిర్యాదులు

### జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి.

### ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

### సంబంధిత అధికారులను ఆదేశించారు.



ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డీఆర్ఓ సంగీతతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు సమస్యల పరిష్కారం నిమిత్తం చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి కచ్చితంగా సమాధానం ఇస్తూ తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (52) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 23, ఇతర శాఖలకు 29, మొత్తం 52 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తేది: 16-03-2026.

పత్రిక ప్రకటన

Office of the District Civil Supply Officer, Govt. of Telangana, Ranga Reddy Dist.

DISTRICT CIVIL SUPPLY OFFICER RANGA REDDY DISTRICT.

## జిల్లాలో వెంటనే మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి ఎంపీ అర్వింద్ ధర్మపురి



అర్వింద్ ధర్మపురి
अरविंद धर्मपुरी
ARVIND DHARMAPURI
MEMBER OF PARLIAMENT (LOK SABHA)
NIZAMABAD, TELANGANA

MEMBER:
- Consultative Committee for the Ministry of Road Transport & Highways
- Standing Committee on Industry
- Joint Committee on Offices of Profit

లేఖ సంఖ్య MP/Nizamabad/162/2026 తేది 16.03.2026

Hyderabad Residence: Villa No. 1, Sri Aditya-Peachtree "THE RESERVE", Narsingi Village, Gandipet Mandal, Ranga Reddy District, Telangana - 500075 DIGIPIN: 422-49L-JFMP
Delhi Residence: #15, Balwant Rai Mehta Lane, KG Marg, New Delhi - 110001
Contact: Call: (+91) 98488 99999 | WhatsApp: (+91) 91009 24777
Email: arvind.dharmapuri@gmail.com | www.arvinddharmapuri.com

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 16 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లాలో రైతులు పండించిన మక్క పంటకు సంబంధించి వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌కు నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి లేఖ రాశారు.జిల్లాలో ఈ సంవత్సరం పెద్ద ఎత్తున మక్క పంట పండిందని,అయితే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం మక్కకు కనీస మద్దతు ధర రూ.2400 ప్రకటించినప్పటికీ,కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు క్వింటాల్‌కు రూ.1700 నుంచి రూ.1800 వరకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దీని వల్ల ప్రతి రైతు సగటున రూ.20,000 నుండి రూ.25,000 వరకు నష్టపోతున్నారని ఎంపీ తెలిపారు.వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుంచి మక్కలను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆయన కోరారు.అలాగే రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసి,మక్కల కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి సూచించారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 16 (నేటి శుభోదయ)మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా , యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు . ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పిస్తానని అన్నారు..

## సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్

### - మస్జిద్ ఏ ఖుబా పాండంగాపురం ఇఫ్తార్లోపాలెం సిఐ ఉస్మాన్ షరీఫ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందులని రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ సిఐ ఉస్మాన్ షరీఫ్ అన్నారు. సోమవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోనీ పాండురంగాపురం రెండవ డివిజన్లో గల మస్జీద్ ఏ ఖుబా లో పాల్గొని ఆయన మాట్లాడారు. క్రమశిక్షణకు, సహనంకు రంజాన్ మాసం ఎంతో పవిత్రతతో కూడుకున్నదని, ఐదు పూటల నమాజ్ తో పాటు రంజాన్ ప్రత్యేక తరావీహ్ నమాజు ప్రతి ఒక్కరు ఆచరిస్తూ అల్లాహ్ ను వేడుకుంటూ మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో మనమందరం నడుచుకుందామని ఆయన అన్నారు. ఇఫ్తార్ విందు అనంతరం నమాజు చేసుకొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మస్జిద్ ఏ ఖుబా సదర్ (ప్రెసిడెంట్ ) ఫయాజ్, పూర్వ సదర్ అఫ్జల్మియా, బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి సలీం, మస్జిద్ మతపెద్ద గులాం రబ్బాని, ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ నాయకులు షేక్ ఇబ్రహీం, టైలర్ హుస్సేన్ భాయ్, ఇంటెలిజెన్స్ ఎస్ ఐ షేక్ రహీం, కరాటే ఖాసీం, జర్నలిస్ట్ జానిపాషా, షేక్ రజిమ్, పోలీస్ చాంద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## నేదునూరి మాట

ఓ వినియోగదారుడా మేలుకో.
నీ హక్కులను యేలుకో.

ప్రపంచ వినియోగదారుల హక్కుల వారోత్సవాలలో వినియోగదారుడా ?
రాజేంద్రనగర్,మార్చి16(నేటి శుభోదయ):ఇకనైనా మేలుకో
నీ హక్కుల
ఆయుధాన్ని
చేతబట్టుకో.కల్తీ కాలంలో
మోసాల లోకంలో
నీజ్ఞానమే నీకు
అసలైన రక్షణ కవచం.ధరను చూడు నాణ్యతను
చూడు గడువు తేదీని
గమనించడం మరువకు.ప్రకటనలు
మాయాజాలంలో
చిక్కుకోకు
అమ్మే వారి మాటలకు
లొంగకు
కొన్నవస్తువులకు రసీదు
అడగడం నీ హక్కు.నష్టం వాటిలితే నిలదీయడం
నీ బాధ్యత
వినియోగదారుల చట్టం
నీకు అండగా ఉంది.న్యాయ పోరాటానికి అది
దారి చూపుతుంది.చైతన్యమేనీ ఆయుధం
అవగాహన నీ బలం
ప్రశ్నించే తత్వం
మోసగాళ్లకు
సింహస్వప్నం
సమాజం హితం కోసం
నీఆత్మగౌరవం కోసం
హక్కుల పరిరక్షణలో నీవు
భాగస్వామివి కావాలి.2026 వినియోగదారుల
హక్కుల దినోత్సవం
థీమ్ ఉత్పత్తి భద్రత
ఉత్పత్తులపైనమ్మకాన్ని
పెంచడం అవగాహనతో
సురక్షితమైన ఉత్పత్తులు
నమ్మకమైన
వినియోగదారులు
అన్న నినాదంతో
మెరుగైన వస్తు
సేవలను పొందడం
నీహక్కు.వస్తు సేలనుకునేటప్పుడు
నాణ్యతను చూడు
తయారు తేదీ ఎక్స్పైరీ
తేదీ చూసి ఎంపిక చేసుకో.కొన్న వాటికి అడిగి రశీధు
తీసుకో మోసపోయి
మౌనంగా ఉండకు
ప్రశ్నించడం నీ ధర్మం.పోరాటం చేయటం నీహక్కు
మార్కెట్లో వినియోగదారుడే
సార్వభౌముడు అన్న
సత్యాన్ని మరవద్దు.మార్కెట్లో జరిగే మోసాలకు
మౌనంగా ఉండకు
జరిగిన మోసాలు ధైర్యంగా
ఎదుర్కోవాలి.తక్కువ తూకానికి
తలవంచకు తప్పుదు
ప్రకటనల మాయాజాలంలో
పడకు.న్యాయం కోసం
వినియోగదారుల
కోర్టులను ఆశ్రయించు
వినియోగదారుల
హక్కుల పట్ల అవగాహన
పెంచుకో అన్యాయాన్ని
ఎదుర్కోవాలి.నిరంతర చైతన్యంతో
అప్రమత్తంగా ఉంటే
నీ హక్కుల కు రక్షణ.ఓ వినియోగదారుడా మేలుకో
నీ హక్కులను యేలుకో.చైతన్యమే నీఆయుధం
అవగాహన నీబలం
ప్రశ్నించే తత్వం
మోసగాళ్లకు
సింహస్వప్నం
సమాజం హితం
కోసం
నీఆత్మగౌరవం కోసం
హక్కుల పరిరక్షణలో
నీవు భాగస్వామివి
కావాలి.నిరంతర చైతన్యంతో
అప్రమత్తంగా ఉంటేనే
నీహక్కులకు రక్షణ.వినియోగ దారుడానీ హక్కుల
పట్ల అవగాహన పెంచుకో
వస్తువు ధర సమాచార హక్కు
వస్తువును ఎంచుకునే హక్కు.అన్యాయం జరిగినప్పుడు
కోర్టుకు విన్నవించుకునే హక్కు
నష్టపరిహార పరిష్కార హక్కు
పైపూర్తిస్థాయి అవగాహన
కలిగి ఉండాలి.వ్యాపార సంస్థలు చేసే మోసాలకు
తప్పుడు ప్రకటనలకు ఆకర్షితమై
ఆర్థికంగా నష్టపోవద్దు.ప్రభుత్వం పౌరసరపర శాఖ
తూనికల కొలతల శాఖ
అప్రమత్తంగా ఉండి
మార్కెట్లో జరిగే మోసాలను
అరికట్టాలి.ఐఎస్ఐ అగ్ మార్క్ ఉన్న వస్తువులను విక్రయించేట్లు
పర్యవేక్షించాలి.షరతులు ఉల్లంఘించిన వ్యాపారులపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి.మహిళా సంఘాలు
యువజన సంఘాలు
వినియోగదారుల క్లబ్బులు
స్వచ్ఛంద సంస్థలు
వినియోగదారుల
హక్కుల రక్షణ చట్టంపై
అవగాహన సదస్సు
నిర్వహించి పౌర సమాజాన్ని చైతన్యపరచాలి.వినియోగ విద్యను
విద్యాసంస్థల్లో
పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి.వినియోగదారులహక్కుల
పట్ల పౌరులను చైతన్య
పరచాలి.వినియోగదారుల హక్కుల
రక్షణకు ఉచిత న్యాయ
సహాయం అందించాలి.మండల జిల్లా కేంద్రాల్లో
వినియోగదారుల ఫోరంలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి
వినియోగదారులకు
న్యాయం చేయాలి.వినియోగదారుడా మేలుకో
నాణ్యతను ఏలుకో
నిరంతర అప్రమత్తతే
నీ హక్కులు శ్రీరామ రక్ష నేదునూరి కనకయ్య

**అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు**
**వినియోగదారుల హక్కుల రక్షణ వేదిక**
**ఫ్రీలాన్స్ రచయిత కాలమిస్ట్**
**కరీంనగర్944024577.**

